జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
మంగళవారం 5 ఆగస్టు 2025 పేజీలు : 10

## ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక చింతన ఉండాలి...!



3





# మెరుగైన వైద్య సేవలు అందించండి...!

200 పడకల నూతన భవనాన్ని త్వరగా పూర్తి చేయాలి
జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి
మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ

2లో



## ప్రభుత్వ పథకాల అమలుపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

మండలాల ప్రత్యేక అధికారులు, జిల్లా అధికారులు ప్రభుత్వ ప్రాధామ్య పథకాల అమలుపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలలు, కేజీబీవీలు, మోడల్ స్కూల్ లను సవాల్ గా తీసుకొని సందర్శించాలని చెప్పారు.

వార్త 2లో

2



## అమ్మా అధైర్య పడకండి.. మీకు నేను అండగా ఉంటా..

## తెలంగాణ లోకాయుక్త న్యాయమూర్తికి ఘనంగా స్వాగతం

నాగార్జునసాగర్ ఆగస్టు 4 (ప్రజా జ్యోతి)

అంతర్జాతీయ పర్యాటక కేంద్రం నాగార్జునసాగర్ కు చేరుకున్న తెలంగాణ రాష్ట్ర లోకాయుక్త న్యాయమూర్తికి ఏ.రాజశేఖర్ రెడ్డికి రెవెన్యూ ప్రోటోకాల్ ఆఫీసర్ దండా శ్రీనివాస్ రెడ్డి ఘనంగా స్వాగతం పలికారు. నాగార్జునసాగర్ నియోజకవర్గంలో సోమవారం నుండి రెండు రోజులు పాటు పలు కార్యక్రమంలో పాల్గొనటానికి వచ్చిన ఆయన స్థానిక విజయ విహార్ అతిథి గృహానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. వీరితోపాటు స్థానిక సీఐ శ్రీను నాయక్, ఎస్ఐలు ముత్తయ్య,ప్రసాద్ తదితరులు ఉన్నారు.




# బుద్ధవనం ఆధ్యాత్మిక చరిత్ర కలిగిన ప్రదేశం

ఇది ధర్మ,శాంతి, మరియు జ్ఞాన మార్గంలో నడిచే ఒక గొప్ప పుణ్యక్షేత్రం

బుధవనం ప్రజా జ్యోతి స్పెషల్ స్టోరీ

నాగార్జునసాగర్ కృష్ణ నది ఒడ్డున,విశేష ప్రాముఖ్యత కలిగిన బుద్ధవనం కు పర్యాటకుల సందడి నెలకొంది.

వార్త 4లో



# అమ్మా అధైర్య పడకండి.. మీకు నేను అండగా ఉంటా...

## పేద ప్రజలు ఆపదలో ఉంటే ఆదుకునే ఆపద్బాంధవుడు

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే మందుల

**తుంగతుర్తి, ఆగస్టు 4, (ప్రజా జ్యోతి):**

మండల పరిధిలోని వెంపటి గ్రామానికి చెందిన సన్నాయిల వెంకటేష్ అకస్మాత్తుగా చనిపోవడంతో నిస్సహాయ స్థితిలో ఉన్న ఆ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ నాయకురాలు దాయం ఝాన్సీ రాజిరెడ్డి అండగా నిలిచి వారి కుటుంబ స్థితిని ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్లడంతో తండ్రిని కోల్పోయిన చిన్నపిల్లల దీనస్థితిని చూసిన ఎమ్మెల్యే మందుల సామెల్ ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం చేసి ఆదుకుంటానని ఇటీవల గ్రామంలో జరిగిన ఓ కార్యక్రమంలో హామీ ఇచ్చారు. ఆ బిడ్డలకు ఇచ్చిన మాట ప్రకారం వారిని తన వద్దకు పిలిపించుకొని రూ.50 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... నియోజకవర్గంలో ప్రతి పేదవారికి ఆపదలో కుటుంబ పెద్దగా వారికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు.ఇట్టి రూపాయలను ఇద్దరు చిన్నారుల పేరు మీద బ్యాంకులో అకౌంట్ తీసి ఫిక్స్ డిపాజిట్ చేయాలని ఝాన్సీ రాజిరెడ్డి కి సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, జిల్లా నాయకులు సుంకర జనార్ధన్, సొసైటీ డైరెక్టర్ కేతిరెడ్డి రవీందర్ రెడ్డి, సంవిధాన్ మండల కోఆర్డినేటర్ మాచర్ల అనిల్, గ్రామ శాఖ అధ్యక్షుడు చిలకల వెంకన్న, జిల్లా నాయకులు సుంకర జనార్ధన్, దాసరి శ్రీను,మాజీ ఎంపిటిసి కేతిరెడ్డి లతా విజయ్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలకల వెంకన్న, కొండ రాజు, భాష బోయిన వెంకన్న కోతి యాకన్న,తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన వైద్య సేవలు అందించండి...!

## 200 పడకల నూతన భవనాన్ని త్వరగా పూర్తి చేయాలి

## – జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

## మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ

**మిర్యాలగూడ, ఆగస్టు 04,(ప్రజాజ్యోతి):**



క్రమశిక్షణతో కూడిన విధులు నిర్వహిస్తూ రోగులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి. సోమవారం మిర్యాలగూడ పట్టణంలోని ఏరియా ఆసుపత్రిని స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (%ఎఱ% ఎల్ ఆర్), సబ్ కలెక్టర్ నారాయణ్



అమిత్ లతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలోని రికార్డులను, ఓపి రిజిస్టర్లను పరిశీలించారు. ఆసుపత్రికి వస్తున్న పేషెంట్లు ముఖ్యంగా డయాలసిస్ పేషెంట్ల వివరాలు, ఆస్పత్రిలో నిర్వహిస్తున్న సర్జరీల గురించి ఆరా తీశారు. ఆస్పత్రిలో ఉన్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. క్యాజువాలిటీలో డాక్టర్లందరూ అందుబాటులో ఉండాలని, రోగులు వచ్చినప్పుడు ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా వైద్యం అందించాలని ఆదేశించారు. ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను వినియోగించుకొని పేదలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు డాక్టర్లతో పాటు సిబ్బంది కృషి చేయాలని అన్నారు. రోగులపట్ల శ్రద్ధ వహించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఆసుపత్రుల సేవల సమన్వయకర్త డాక్టర్ మాతృనాయక్ మాట్లాడుతూ మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రిలో గత నెల 250 సర్జరీలు నిర్వహించి రాష్ట్రవ్యాప్తంగా ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. దీంతోపాటు 20 మేజర్ సర్జరీలు, మోకాలు చిప్పల, హిప్ మార్పిడి చికిత్సలు నిర్వహించడం జరిగిందన్నారు. అంతేకాక 'లక్ష్య' పథకానికి మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రి ఎంపిక అయినట్లు తెలిపారు. ఆస్పత్రికి 160 కెవి జనరేటర్ మంజూరు అయిందని, త్వరలోనే దానిని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఆస్పత్రిలో సౌకర్యాల్లో ఇబ్బందులు కలగకుండా ఏడుగురు అదనపు శానిటేషన్ సిబ్బంది ఆస్పత్రికి మంజూరయ్యారని ఆయన తెలిపారు. అనంతరం ఆస్పత్రి ఆవరణలో నిర్మితమవుతున్న 200 పడకల నూతన భవనాన్ని కలెక్టర్ పరిశీలించారు. గతంలో వంద పడకలుగా ఉన్న ఈ భవనాన్ని 200 పడకల భవనంగా అదనపు నిర్మాణాలు చేపడుతున్నారని అధికారులు వివరించారు. నూతన భవన నిర్మాణాన్ని సరిత గతన పూర్తి చేయాలని కలెక్టర్ కాంట్రాక్టర్ ను ఆదేశించారు. నిర్మాణంలో భాగంగా పెండింగ్లో ఉన్న 4 కోట్ల 50 లక్షల రూపాయల బిల్లులను త్వరగా మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటామని, అందుకు సంబంధించిన వివరాలను అందజేయాలని కాంట్రాక్టర్, అధికారులను కోరారు. అనంతరం ఆసుపత్రి వైద్యులు, సిబ్బందితో సమావేశమై మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చేపట్టాల్సిన అంశాలపై సుదీర్ఘంగా చర్చించి సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటిండెంట్ శ్రీనివాస్ సమరథ్, వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాల అమలుపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ ఆగస్టు 04(ప్రజాజ్యోతి ప్రతినిధి):**

మండలాల ప్రత్యేక అధికారులు, జిల్లా అధికారులు ప్రభుత్వ



ప్రాధామ్య పథకాల అమలుపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలలు, కేజీబీవీలు, మోడల్ స్కూల్ లను సవాల్ గా తీసుకొని సందర్శించాలని చెప్పారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. అనంతరం నిర్వహించిన జిల్లా అధికారుల సమ్మిళిత సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టులు, ఇతర ప్రాధామ్య పథకాలకు అత్యంత ప్రాధాన్యత త ఇస్తున్నదని, అందువల్ల మండలాల ప్రత్యేక అధికారులు, జిల్లా అధికారులు దీనిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి పథకాలు వేగవంతంగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణ సమస్యలను ఎప్పటికప్పుడు సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకోవాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు వారి మండలంలోని రెసిడెన్షియల్ పాఠశాలలు, కేజీబీవీలు మోడల్ పాఠశాలలను సందర్శించి సమస్యలు లేకుండా చూడాలన్నారు. విద్య, వైద్యం, స్థానిక పరిపాలన అంశాలలో మండలాల ప్రత్యేక అధికారులది కీలకపాత్ర అని అన్నారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అధికారులందరూ తప్పనిసరిగా హాజరు కావాలని చెప్పారు. కాగా ఈ సోమవారం 99 ఫిర్యాదులు రాగా, జిల్లా అధికారులకు సంబంధించిన 43, రెవెన్యూ శాఖకు సంబంధించి 56 పిర్యాదులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు జే.శ్రీనివాస్, నారాయణ అమిత్, స్పెషల్ కలెక్టర్ సీతారామారావు, డిఆర్డిఓ నాగిరెడ్డి, ఆర్డీవోలు వై.అశోక్ రెడ్డి, రమణారెడ్డి, శ్రీదేవి, జిల్లా అధికారులు ఈ కార్యక్రమానికి హాజరై ఫిర్యాదులను స్వీకరించారు.

# ఘనంగా స్కంద లైఫ్ లైన్ హాస్పిటల్ ప్రారంభం

## డాక్టర్ కోతమాసు సోమబాబు ఫిజీషియన్

**నల్గొండ జూలై 4 (ప్రజా జ్యోతి )**

నల్గొండ జిల్లా కేంద్రంలోని సరోజినీ కంటి హాస్పటల్ ప్రక్కన బొట్టుగూడ లో సోమవారం డాక్టర్ కోతమాసు సోమబాబు ఫిజీషియన్ క్రిటికల్ కేర్ విభాగం ప్రారంభించి మాట్లాడారు.. పట్టణ మరియు పరిసర ప్రాంత సౌకర్యార్థం 50 పడకలతో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అడ్వాన్స్ టెక్నాలజీ మరియు లామినార్ థియేటర్ ఐసీయూ సపోర్ట్ డయాలసిస్ విభాగం మరియు అన్ని రకాల ఎమర్జెన్సీ సేవలు చేయబడును అని తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్స్, హాస్పటల్ సిబ్బంది, మార్కెటింగ్ రిప్రజెంటేటివ్ సింగం శివకుమార్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక చింతన ఉండాలి...! - ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

## బాపూజీ నగర్ లో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి నాగేంద్ర స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

## హాజరైన ఎమ్మెల్యే దంపతులు



**మిర్యాలగూడ, ఆగస్టు 04,(ప్రజాజ్యోతి):**

ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక చింతన, భక్తి భావం ఉండాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బీఎల్ఆర్)అన్నారు. సోమవారం పట్టణంలోని ఉమ్మడి బాపూజీ నగర్లో నూతనంగా నిర్మించిన శ్రీ శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, శ్రీ నాగేంద్ర స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవంలో ఎమ్మెల్యే దంపతులు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. నూతనంగా నిర్మించిన ఈ దేవాలయాలలో మంగళ వాయిద్యాలు, భాజా భజంత్రీల నడుమ పేద పండితుల మంత్రోచ్ఛారణలతో ధ్వజస్తం ప్రతిష్ట మహోత్సవాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో ఎమ్మెల్యే దంపతులు ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి బాపూజీ నగర్ వాసులంతా కలిసికట్టుగా పెద్ద దేవాలయాన్ని నిర్మించి, గత మూడు రోజులుగా పండుగ వాతావరణం లో పిల్లా పెద్దలంతా సంబరాలు చేసుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్లు పాతూరి ప్రసాద్, కొమ్మన నాగలక్ష్మి (సీతక్క), ప్రముఖ రైస్ మిల్లర్ గుడిపాటి నవీన్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, తాజా మాజీ కౌన్సిలర్లు దేశిడి శేఖర్ రెడ్డి,శాగం జలంధర్ రెడ్డి, గోదాల జానకి రామ్ రెడ్డి, పాతూరి శరత్ తదితరులు పాల్గొన్నారు.

# అట్టడుగు వర్గాల హక్కుల కోసం పోరాడిన మహనీయుడు

## ఐఏఎల్ ఆధ్వర్యంలో ఘనంగా పద్మనాభ రెడ్డి 12 వర్ధంతి



**కోదాడ టౌన్ ,ఆగస్టు 4 (ప్రజా జ్యోతి):**

ప్రగతిశీల భావాలతో పౌరహక్కుల రక్షణకు హైకోర్టు సీనియర్ న్యాయవాది ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు స్వర్గీయ పద్మనాభ రెడ్డి అవిశ్రాంత పోరాటం చేశారని పలువురు న్యాయవాదులు పేర్కొన్నారు. సోమవారం ఆయన 12వ వర్ధంతి సందర్భంగా కోదాడ ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అట్టడుగు పేద బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం హైకోర్టులో నిరంతరం న్యాయపోరాటం సాగించి బాధితులకు అండగా నిలిచిన మహనీయుడు పద్మనాభ రెడ్డి అని ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడారు. ఎక్కడ మానవ హక్కుల ఉల్లంఘన జరిగిన తన గళాన్ని వినిపించి బాధితులకు అండగా నిలిచేవారని పేర్కొన్నారు. వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి గట్ల నరసింహారావు, కోదాడ అధ్యక్షులు అబ్దుల్ రహీం, కార్యదర్శి వెంకటాచలం, సీనియర్ న్యాయవాది సుధాకర్ రెడ్డి, శరత్ బాబు, యశ్వంత్, సిలివేరు వెంకటేశ్వర్లు, ఉయ్యాల నరసయ్య, హేమలత, మురళి, శ్రీధర్,వెంకన్న, పెద్దబ్బాయి తదితరులు పాల్గొన్నారు.

# బీసీ లందరూ పార్టీలకతీతంగా ఏకం కావాలి...!

## - బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్



**మిర్యాలగూడ,ఆగస్టు04,(ప్రజాజ్యోతి):**

తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి బీసీ లందరూ పార్టీలకు అతీతంగా ఐక్యంగా ముందుకు సాగవలసిన సమయం ఆసన్నమైందనీ బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ కోరారు. సోమవారం బీసీ సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రాజకీయ రిజర్వేషన్ల సాధన కోసం అన్ని రాజకీయ పార్టీల నాయకులు ఐక్యంగా ముందుకు సాగి మనకు రాజ్యాంగ పరంగా ధక్కవలసినటువంటి బీసీ రిజర్వేషన్లనుసాధించుకోవడం కొరకు ఐక్య ఉద్యమాలు చేయవలసిన సమయం ఆసన్నమైందని ఆయన అన్నారు.నాడు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం రాష్ట్ర ప్రజలందరూ ఐక్యంగా ఉద్యమం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నాం అదే తరహాలో నేడు రాష్ట్రంలో బీసీల ఉద్యమం ఉండబోతుందని ఆయన అన్నారు. బీసీ రిజర్వేషన్ల కోసం త్వరలోనే రహదారుల దిగ్బంధం, రోడ్లపై వంటా వార్పు కార్యక్రమాలు చేసే దిశగా అడుగులు వేస్తున్నాం అని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రానున్నది బీసీల రాజ్యమే ప్రతి బీసీ సోదరుడు పార్టీలకు అతీతంగా కలిసి ముందుకు సాగాలని అన్నారు.అత్యధికంగా ఓట్లు ఉన్న బీసీలు సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి, కౌన్సిలర్ స్థానాలకే బీసీలు పరిమితం కావద్దని, తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన బీసీ లు ఎమ్మెల్యేలు, ఎంపీలు గా ముఖ్యమంత్రి గా చేసే వరకు అందరం కలిసి గట్టిగా పోరాటం చేయాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టేటి రమేష్, శంకర్, గంగాధర్, రమేష్, కోటేష్, వీరస్వామి, ఉపేందర్, రవి తదితరులు పాల్గొన్నారు.

# సిలివేరు లింగస్వామి కుటుంబానికి 50 వేలు అందించిన చల్లమల్ల కృష్ణారెడ్డి

**సంస్థాన్ నారాయణపురం,**

ఆగస్టు 04, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండలం సర్వేల్ గ్రామానికి చెందిన సిలివేరు లింగస్వామి ఇటీవల మరణించగా దశదినకర్మ రోజు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చలమల కృష్ణారెడ్డి 50 వేల రూపాయల పంపించగా సోమవారం చల్లమల్ల యువసేన మునుగోడు నియోజకవర్గం అధ్యక్షుడు రామోజు హరికుమార్ ఆధ్వర్యంలో పలువురు లింగస్వామి ఇంటికి వెళ్లి ఆయన కుటుంబ సభ్యులకు 50,000 రూపాయలను అందజేశారు. లింగస్వామి ముగ్గురు పిల్లల చదువు బాధ్యతలను చలమల్ల కృష్ణారెడ్డి తీసుకుంటాడని వారు వివరించారు. పదవులు ఉన్నా లేకున్నా ప్రజాసేవలో కృష్ణారెడ్డి ముందు ఉంటాడని హరికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బోయ నరసింహ, ఎల్లంకి నరేష్ గౌడ్, పగిళ్ల శ్రీను, సికిలమెట్ల అనిల్, కాటం శ్రీశైలం యాదవ్, చర్ల కృష్ణ, సిలివేరు నవీన్, సిలివేరు శివ, సిలివేరు నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



# చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి

**కోదాడ టౌన్, ఆగస్టు 4 (ప్రజా జ్యోతి):**

కోదాడ పట్టణంలోని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని రిష్విని ఖమ్మంలో జరిగిన జాతీయస్థాయి కరాటే పోటీలు అండర్ 12 విభాగంలో గోల్డ్ మెడల్ సాధించింది. కాగా ఈరోజు పాఠశాల ప్రిన్సిపాల్ వెంకటనారాయణ ఆధ్వర్యంలో విద్యార్థినిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మరెన్నో పతకాలు సాధించి చదువుతోపాటు క్రీడల్లోను రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ గోవర్ధన్, ఉపాధ్యాయులు కన్నయ్య, రాయుడు, నాంచారయ్య, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.




# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**వలిగొండ ఆగస్టు 4 ప్రజా జ్యోతి**

మండల పరిధిలోని నాగారం గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు సోమవారం పరిశీలించారు. అనంతరం ఆయన లబ్ధిదారులతో మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా నిర్మాణాలు చేపట్టి త్వరగా బిల్లులు పొందాలని సూచించారు. ఇండ్ల నిర్మాణంలో ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట మండల పరిషత్ అభివృద్ధి అధికారి జేలేందర్ రెడ్డి, ఏపీవో, ఏపీఎం, సంబంధిత అధికారులు లబ్ధిదారులు,తదితరులు పాల్గొన్నారు.





# బుద్ధవనం ఆధ్యాత్మిక చరిత్ర కలిగిన ప్రదేశం

## ఇది ధర్మ,శాంతి,మరియు జ్ఞాన మార్గంలో నడిచే ఒక గొప్ప పుణ్యక్షేత్రం

## బుద్ధవనం ప్రదేశం యాత్రికుల కోసం ఒక గురుక్షేత్రంగా మారింది.


## ప్రదేశం బౌద్ధధర్మానికి సంబంధించిన చరిత్రతో గొప్ప సంబంధం కలిగి ఉంది.

## బుధవనం ప్రజా జ్యోతి స్పెషల్ స్టోరీ



**నాగార్జునసాగర్ ఆగస్టు 4(ప్రజా జ్యోతి)**

నాగార్జునసాగర్ కృష్ణ నది ఒడ్డున,విశేష ప్రాముఖ్యత కలిగిన బుద్ధవనం కు పర్యాటకుల సందడి నెలకొంది,తెలంగాణలో నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ లో ఎంత వైభవంగా నిర్మించబడిన ఒక గొప్ప పుణ్యక్షేత్రము,ఈ బుద్ధ వనానికి తెలంగాణ రాష్ట్ర




ప్రభుత్వం మే-2025-మిస్ వరల్డ్ పోటీలను అత్యంత వైభవంగా హైదరాబాదులో నిర్వహించారు,ఈ మిస్ వరల్డ్ పోటీలో భాగంగా ఆసియాలోనే అతిపెద్ద మహాస్తూపం ఘనమైన చారిత్రక నేపథ్యం ఉన్న బుద్ధవనాన్ని సందర్శించిన సుందరీమణులు ఆధ్యాత్మిక అనుభూతి పొందారు.సాయం సంధ్యవేళ, విద్యుద్దీపాలతో అలంకరించిన ప్రాంగణం లో సందడి చేశారు.గౌతముడి మహాపాదుకలకు పుష్పాంజలి ఘటించి, మహాస్తూపంలో ధ్యానం చేశారు.జాతకవనంలో బుద్ధుడి జీవనక్రమాన్ని తెలిపే శిల్పాలను చూసి తిలకించారు. నాగార్జునసాగర్,తెలంగాణలోని ఒక ప్రసిద్ధ నీటిపారుదల ప్రాజెక్టు మాత్రమే కాకుండా,ఆ ప్రాంతంలో ఉన్న బుద్ధవనం కూడా విశేషంగా ప్రఖ్యాతి పొందింది.ఇది ఒక పవిత్ర ప్రదేశం,సాంప్రదాయ పరమైన భావనలను, బుద్ధవాదాన్ని ఉద్దేశించే స్థానంగా నిలిచింది.పురాతన కాలంలో,నాగార్జునసాగర్ ప్రాంతం ఒక విస్తారమైన ఆధ్యాత్మిక పటానికి చారిత్రకమూ,భౌగోళికమూ ఎంతో ప్రాముఖ్యం కలిగి ఉంది.ఈ ప్రదేశం బుద్ధుని ఆధ్యాత్మిక ధోరణి,జ్ఞానం మరియు శాంతిని పొందే అనేక యాత్రికులకు బహువిధంగా ఉపకరిస్తున్నది. ఒకప్పుడు,గ్రామాల మధ్య ఉన్న ప్రకృతి దృశ్యాలు,ప్రజలు తమ పంటలను సాగిస్తూ,కాలయాపనలో తమ శ్రేయస్సును అన్వేషించేవారు.అప్పుడు,ఒక గౌరవనీయుడు నాగార్జున అనే పేరుతో ఒక మాధ్యమికుల శిష్యుడు, సమాజంలో న్యాయం మరియు శాంతి కోసం ఉపదేశాలు ఇచ్చేవాడు.నాగార్జున,ఒక ముఖ్యమైన బౌద్ధ గురువు,2వ శతాబ్దంలో ఈ ప్రాంతానికి వచ్చి, బుద్ధవేదాలను, పరిచయంచేస్తూ,స్థానిక ప్రజలకు బుద్ధ సిద్ధాంతాలను వివరించేవాడు.ఆయన సూత్రాల ద్వారా ప్రజలు సకల బాధలనుండి ముక్తి పొందే మార్గాన్ని అనుసరించారు.ఈ ప్రాంతం లోని బుద్ధవనం ప్రజలకు శాంతి మరియు ఆధ్యాత్మిక అనుభూతులను అందించే ఒక పవిత్ర స్థలం.ఇక్కడ,ప్రతి వ్యక్తి తన మనసును శాంతించుకునేందుకు,ఆత్మను పరిక్షించుకునేందుకు,బుద్ధవాదాన్ని గ్రహించేందుకు ఒక స్థిరమైన మార్గాన్ని అనుసరిస్తాడు.ఈ బుద్ధవనం లో ఒక పెద్ద విహార వృక్షం ఉంది,దాని త్రివేణి గోపురాలు,బుద్ధ విగ్రహాలు,మరియు శాంతినిధి చెట్ల కింద గురువులు మరియు శిష్యులు జ్ఞానాన్ని పంచుకుంటారు. ఇక్కడ వచ్చే ప్రజలు,ఆధ్యాత్మిక మార్గాన్ని అనుసరించడం ద్వారా తమ జీవితం సకల కష్టాలు,బాధలు నుండి విముక్తి పొందే అవకాశాన్ని కలిగి ఉంటారు.మరింతగా,ఈ ప్రదేశం ధర్మ"అనేది వారి ఆధ్యాత్మిక పంథాలను నిర్దేశిస్తూ,ఒక కొత్త జీవన మార్గాన్ని అందిస్తుంది.ప్రదేశం ప్రకృతి సుందరతను మరియు ఆధ్యాత్మికతను కలిపి ప్రజలను ఆత్మసమాధానంలోకి నడిపిస్తుంది. నాగార్జునసాగర్ బుద్ధవనం ఒక పటిష్టమైన ఆధ్యాత్మిక క్షేత్రం అవ్వడంతో పాటు,ఇది సమాజం లో శాంతి,సద్గుణాలు,సహనం పెరిగే ప్రదేశంగా మారింది.ప్రజలు ఇక్కడ బుద్ధుని ఉపదేశాలను పఠిస్తూ,వారి జీవితాలను స్మరిస్తారు, నాగార్జునసాగర్ బుద్ధవనం,వందల సంవత్సరాలుగా కొనసాగుతున్న ఆధ్యాత్మిక దారి,ప్రజలకు ఒక మార్గదర్శి అవుతుంది. ఇది ధర్మ,శాంతి,మరియు జ్ఞాన మార్గంలో నడిచే వారి కోసం ఒక దారి ప్రదర్శిస్తుంది. నాగార్జునసాగర్ ప్రాంతం కృష్ణ నదికి దగ్గరగా ఉండటం,అద్భుతమైన పల్లెల సమీపంలో ఉండటం వల్ల ఈ ప్రదేశం అత్యంత పవిత్రంగా మారింది.అక్కడ ఉన్న బుద్ధవనం ప్రదేశం యాత్రికుల కోసం ఒక గురుక్షేత్రంగా మారింది. నాగార్జున సాగర్ బుద్ధవనం,కేవలం పర్యాటక ప్రదేశం కాకుండా,ఇది అనేక మంది ఆధ్యాత్మికులు,యాత్రికులు మరియు జ్ఞానవంతులకి ఒక ధ్యాన క్షేత్రం గా మారింది.ఈ ప్రదేశం వారిచే సందేశం,తమ మనసును ప్రశాంతంగా,సమాధిగా



ఉంచుకుని,జీవితంలో సత్యం మరియు ఆధ్యాత్మికతను అన్వేషించడం. నాగార్జున సాగర్ బుద్ధవనం పర్యాటకులను మరియు భక్తులను ఆకర్షించేందుకు శక్తివంతమైన ప్రదేశంగా మారింది.ఇక్కడ జరిగే బుద్ధధర్మ పూజలు,సద్గుణాలు మరియు ధ్యాన కార్యక్రమాలు ప్రజలను ఆధ్యాత్మికంగా పరిపూర్ణంగా మార్చుతున్నాయి.



# గర్భిణీ స్త్రీ లకు అవసరమైన ఎం ఎస్ సెలైన్ బాటిల్ కూడా ఇవ్వలేని అసమర్థ ప్రభుత్వం



**నేరేడు చర్ల ఆగస్టు 4(ప్రజా జ్యోతి)**

దవాఖానల్లో గర్భిణీ స్త్రీలకు ఎం ఎస్ సెలైన్ బాటిల్ కూడా అందించలేని దుస్థితి లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్ కుమార్ అన్నారు. సోమవారం నేరేడుచర్లలోని ప్రభుత్వ దవాఖానను సందర్శించి గర్భిణులు, వైద్యులతో మాట్లాడిన పిదప నవీన్ కుమార్ మాట్లాడుతు దవాఖానలో లేని పరికరాలను వెంటనే ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చి మెరుగైన వైద్యం అందేలా చూడాలన్నారు. గతంలో ఈ దవాఖానలో 80 శాతం సాధారణ ప్రసవాలు జరిగితే, నేడు ప్రసవాల సంఖ్య తగ్గిందన్నారు. మందులు ప్రైవేట్‌లో తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఉందని డైరెక్ట్ గా అధికారులే స్టాక్ లేదు ఏది కావాలన్నా బయటనుండి తెచ్చుకోవాలి అని పేషంట్లతో అనడం చాలా బాధాకరం అని పది రోజుల్లో అవసరమైన వాటిని సమకూర్చి పూర్తిస్థాయిలో సేవ లు వినియోగంలోకి తీసుకరావాలన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ధర్నా చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో నియోజకవర్గం బిఆర్ యస్వి నాయకులు పల్లెపంగు నాగరాజు షేక్ నాగుల్ మీరా, షేక్ ఇంతియాజ్, కనుకు జోసెఎ పాల్గొన్నారు.

# చదువు తోపాటు క్రీడలల్లో నూ విద్యార్థులు రాణించాలి...!

**-ఐసిసి మాజీ చీఫ్ సెలెక్టర్ ఎం ఎస్ కె ప్రసాద్**

**మిర్యాలగూడ,ఆగస్టు 04, (ప్రజాజ్యోతి):**

విద్యార్థులు విద్యాతో పాటు క్రీడలలో దృష్టి సారించి,ప్రతిభచూపాలని ప్రముఖ ఇండియన్ క్రికెట్ టీం మాజీ చీఫ్ సెలెక్టర్ ఎం ఎస్ కే ప్రసాద్ అన్నారు. సోమవారం మిర్యాలగూడ పట్టణంలోని శాస్త్ర గ్రూప్ ఆఫ్ స్కూల్స్ కి విచ్చేసిన ఆయన మాట్లాడుతూ ప్రతిభ గల క్రీడాకారులకు స్పోర్ట్స్ కోటా కింద విద్యా ఉద్యోగాలలో అవకాశాలు ఉంటాయన్నారు.




విద్యార్థులందరూ విద్యను అభ్యసిస్తూ తమకు నచ్చిన క్రీడల్లో ప్రతిభను చూపాలన్నారు.విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు ఎం ఎస్ కె ప్రసాద్ సమాధానం ఇవ్వటంతో పాటు, మంచిసందేశాలను ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రముఖ శిక్షణ గురువు, ద్రోణాచార్య అవార్డు గ్రహీత సురేష్, ప్రముఖ ఆర్కిటెక్ట్ రమేష్ తోపాటు శాస్త్ర గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ మైనం చంద్రశేఖర్, కరస్పాండెంట్ పాశం శ్రీధర్ రెడ్డి, ప్రిన్సిపల్ పాశం సింధు తదితరులు పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా

**భువనగిరి,ఆగస్ట్ 4(ప్రజాజ్యోతి)**



భువనగిరి పట్టణం లోని సింగన్నగూడెం ఇందిరమ్మ కాలనీలో గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం,భువనగిరి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి,భువనగిరి పట్టణంలోని లబ్ధిదారులకు 444,డబల్ బెడ్ రూమ్లు కేటాయించడం జరిగింది.. కేటాయించిన నాటి నుంచి నేటి వరకు అధికారంలోకి వచ్చిన,కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తూ లబ్ధిదారులకు డబల్ బెడ్ రూములు అందించక పోవడంలో,ఆంతర్యం ఏమిటని,బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కిరణ్ కుమార్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.ఈ సందర్భంగా సోమవారం లబ్ధిదారులతో కలిసి డబల్ బెడ్ రూం ఇండ్లను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ,నాసిరకం పనులు చేపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.నెలకు ఒకసారి ఇప్పుడున్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,నామ మాత్రంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలిస్తూ కాల యాపన,చేస్తున్నారని మండిపడ్డారు.వెంటనే లబ్ధిదారులకు,అన్ని రకాల సౌకర్యాలు కల్పించి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అందించకపోతే మా బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో లబ్ధిదారులను,ఇండ్లలోకి పంపిస్తామని హెచ్చరించారు. గత ప్రభుత్వం లో ఇచ్చిన 444మంది ని,కాదని నూతన వాళ్లకు పట్టాలిస్తే ఊరుకునేది లేదని అన్నారు.ఈ కార్యక్రమం లో మాజీ మున్సిపల్ చైర్మన్లు ఎనబోయిన ఆంజనేయులు, పెంట నర్సింహ,పట్టణ ప్రధాన కార్యదర్శి,మాజీ కౌన్సిలర్ ఖాజా అజీమోద్దీన్ పెంట నితీష్ సుభాష్,సూరజ్ సైదులు మైనారిటీ నాయకులు అంజాద్, ఇస్మాయిల్,రహీం బురాన్,మాజీ కౌన్సిలర్ వెల్దుర్తి రగునాథ్,తదితరులు పాల్గొన్నారు.

# సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు

**సంస్థాన్ నారాయణపురం**

ఆగస్టు 04, (ప్రజాజ్యోతి) : రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు అందుబాటులో ఉన్నాయని సంస్థాన్ నారాయణపురం మండల వ్యవసాయ అధికారిని కే వర్షిత సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను మండలానికి 75 బ్యాటరీ స్ప్రేయర్లు, 12 పవర్ స్ప్రేయర్లు, మూడు రోటవేటర్లు, 1 సీడ్ కం ఫర్టిలైజర్స్, 4 కల్టి వేటర్స్, 1 బండ్ ఫార్మర్, 1 బ్రష్ కట్టర్, 1 స్టార్ టేలర్ మంజూరయ్యాయి అన్నారు. ఎస్సీ ఎస్టీ మహిళలకు 50 శాతం సబ్సిడీపై, ఇతరులకు 40 శాతం సబ్సిడీ మీద ఈ పరికరా లను అందించనున్నట్లు తెలిపారు. పరికరాలు కావలసిన రైతులు తమ భూమి పాసు బుక్కులను, ఆధార్ కార్డులను, ఫోటో తో వచ్చి మండల వ్యవసాయ కార్యాలయంలో ఈనెల 14వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# ముత్యాలమ్మ గుడి చైర్మన్గా రాధారపు బిక్షపతి



**నార్కట్ పల్లి, ఆగస్టు 4 ( ప్రజా జ్యోతి ):**

ముత్యాలమ్మ గుడి చైర్మన్ నార్కట్పల్లి పట్టణానికి చెందిన విద్యావేత్త, విశ్రాంత ఉపాధ్యాయులు, చెరువుగట్టు మాజీ ధర్మకర్త రాధారపు బిక్షపతి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు ప్రజ్ఞాపురం రాములు, కమ్మపాటి రాములు, మందగిరి ప్రసాద్, నడింపల్లి శ్రీహరి, సలహాదారుగా బొక్కభూపాల్ రెడ్డి, యాద వెంకన్న ను నియమించారు. ఈ నియామకానికి సహకరించి వారందరికి నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ఘనంగా శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సభ్యులు దూదిమెట్ల సత్తయ్య యాదవ్, ఐత రాజు యాదయ్య,సట్టు సత్తయ్య, పుల్లెంల అచ్చాలు, సామ కొండల్ రెడ్డి, లింగాల రాములు, జేరిపోతుల భరత్ గౌడ్, మిరియాల రాములు, జనగ బిక్షం పాల్గొన్నారు.

# తుంగపాడు మోడల్ స్కూల్లో వంట మనిషి, నైట్ వాచ్ మెన్ పోస్ట్ లకు దరఖాస్తుల ఆహ్వానం

**మిర్యాలగూడరూరల్, ఆగస్టు 04,(ప్రజాజ్యోతి):**



మిర్యాలగూడ మండలం తుంగపాడు మోడల్ స్కూలు లో గల బాలికల హాస్టల్ లో సహాయక వంటమనిషి, మహిళ నైట్ వాచ్మెన్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని దరఖాస్తు చేసుకోవాలని సోమవారం మండల విద్యాశాఖ అధికారి లావూరి బాలు నాయక్ తెలిపారు. సహాయ వంటమనిషికి గౌరవ వేతనం 6,500 రూపాయలు ఉంటుందని, ఏడవ తరగతి పాసై ఉండవలెనని తెలిపారు.అలాగే రాత్రి కాపలదారు మహిళ పోస్ట్ ఖాళీ కు గౌరవవేతనము 8,700 రూపాయలు ఉంటుందని, అభ్యర్థి పదవ తరగతి పాసై, స్థానికులై ఉండవలెనని, 45 సంవత్సరాల లోపు మహిళలు అర్హులని తెలిపారు. అర్హత గల అభ్యర్థులు ఈనెల 8వ, తారీకు సాయంత్రం ఐదు గంటల వరకు దరఖాస్తులు మోడల్ స్కూల్ హాస్టల్ నందు సమర్పించగలరని ఎం ఇ ఓ బాలు నాయక్ కోరారు.

## ఘనంగా గ్రామ పురోహితుని కుమారుని కళ్యాణం

**వలిగొండ ఆగస్టు 4 ప్రజా జ్యోతి**

వలిగొండ గ్రామ పురోహితుడు నందిభట్ల లక్ష్మీనారాయణ శాస్త్రి కుమారుడు శ్రీకర శర్మ వివాహం శ్రీవల్లి హైందవితోఆదివారం కూకట్ పల్లిలోని ఎమ్ ఎల్ ఎన్ గార్డెన్స్ లో ఘనంగా జరిగింది. సోమవారం స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి లక్ష్మీనారాయణ శాస్త్రి గృహానికి వెళ్లి నూతన దంపతులను ఆశీర్వదించారు.



# నేటి విస్తృత స్థాయి సమావేశం జయప్రదం చేయండి

## - సిపిఎం మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి



**భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 04 (ప్రజాజ్యోతి)**

నేడు పట్టణ కేంద్రంలోనీ కోదండరాం రెడ్డి పెద్దన్న భవనంలో జరిగే సిపిఎం పార్టీ మండల పట్టణ విస్తృత స్థాయి సమావేశాన్ని జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల వ్యాప్తంగా ఉన్న సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించబోతున్నట్లు ఆయన తెలిపారు.

## రాజీవ్ యువవికాసం అమలు చేయాలి...ఖాళీ ఉద్యోగాలు భర్తీ చేయాలి - డీవైఎఫ్ఐ నాయకుల డిమాండ్

**మిర్యాలగూడ, ఆగస్టు 04,(ప్రజాజ్యోతి):**

రాజీవ్ యువ వికాసం పథకాన్ని అమలు చేయాలని, ఖాళీగా ఉన్న ఉద్యోగాలను పూర్తిచేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని అఖిల భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య(డీవైఎఫ్ఐ) జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు రవినాయక్, మల్లం మహేష్ లు డిమాండ్ చేశారు. సోమవారం స్థానికంగా సందర్భంగా మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కోసం రాజీవ్ యువ వికాసం పథకం కింద రూ.50 వేల నుంచి రూ.5 లక్షల వరకు రుణాలిస్తామని చెప్పి నేటికీ ఇవ్వలేదని విమర్శించారు.బడ్జెట్లో రూ.6 వేల కోట్లు కూడా కేటాయించి ఇవ్వడం మరిచిపోయిందన్నారు. ఇప్పటికే ఆ పథకంలో భాగంగా 16, 25,000కు పైగా నిరుద్యోగులు దరఖాస్తు చేసుకుని రుణాల కోసం ఎదురు చూస్తున్నారని చెప్పారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా లబ్దిదారులకు ఇస్తామని చెప్పిన ప్రభుత్వంవాయిదా వేసిందన్నారు.సిబిల్ స్కోరు లేకున్నా నిరుద్యోగ యువతకు ఈ పథకాన్ని అమలు చేయాలని, లేనిపక్షంలో డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. రాష్ట్రంలో ఆయా శాఖల్లోని ఖాళీ పోస్టులను భర్తీ చేయాలనీ, జాబ్ క్యాలెండర్ ను అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో నాయకులు పతాని శ్రీను,వినోద్ నాయక్, ఆశీర్వాదం, పల్లా బిక్షం, నాగేందరప్రసాద్, వదుద్, నాగరాజు, శ్రీను, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



## పోతురాజు విగ్రహ నిర్మాణానికి భూమిపూజ

**మఠంపల్లి ఆగస్టు 04 ప్రజా జ్యోతి**

మఠంపల్లి మండలం మంచ్యతండా సమీపంలో గల శ్రీ శ్రీ శ్రీ దుప్పల గట్టు బంగారుమైసమ్మ తల్లి దేవాలయం ముందు దున్నపోతును బలిస్తున్నట్లు గా పోతురాజు విగ్రహాన్ని నెలకొలిపెందుకు జన మెమోరియల్ ట్రస్ట్ వారు ముందుకు రాగ సోమవారం భూమి పూజ నిర్వహించడం జరిగింది.జన మెమోరియల్ ట్రస్ట్ కుటుంబ సభ్యులు పాల్గొని మాట్లాడుతూ




అమ్మ వారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని పాడి పంటలు సంవృద్ధిగా ఉండాలని కోరారు.ఈకార్యక్రమంలో జనా నాయక్ కుటుంబ సభ్యులు, తండా నాయక్,కార్బారి,తండా పెద్దలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో పురోగతి తీసుకువచ్చేలా కృషి చేయాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ ఆగస్టు 04(ప్రజాజ్యోతి ప్రతినిధి):**



ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో పురోగతి తీసుకువచ్చేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మండల స్థాయి అధికారులను ఆదేశించారు. సోమవారం ఆమె గుర్రంపోడు ఎంపీడీవో కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల పై సమీక్ష నిర్వహించారు. ముందుగా లబ్దిదారులు బేస్మెంట్ వేసుకునేలా ప్రోత్సహించాలని, బేస్ మెంట్ స్థాయి నుండి పురోగతి పెంచుతూనే లేంటల్ స్థాయికి, ఆ తదుపరి పూర్తిస్థాయిలో నిర్మించుకునేలా చూడాలన్నారు. ఇండ్లు మంజూరైన అత్యంత నిరుపేదలు, ఇండ్లు నిర్మించుకునేందుకు ఆర్థిక స్తోమత లేని వారిని గుర్తించి జాబితా పంపించాలని, వారికి స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా ఆర్థికంగా ఋణమందించే బాధ్యత ఏపీ ఏ పి ఓ లు తీసుకోవాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ఎక్కడైనా ఇసుక, లేబర్ సమస్య ఉంటే తక్షణమే తహసిల్దార్ తో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని ఎంపీడీవోకు సూచించారు. మండలానికి మంజూరైన ఇండ్ల పురోగతి విషయంలో ఆర్డిఓ ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని దేవరకొండ ఆర్ డి ఓ రమణారెడ్డిని ఆదేశించారు. ఈ కార్యక్రమానికి గృహ నిర్మాణ శాఖ పీడి రాజ్ కుమార్, జెడ్పి సీఈవో శ్రీనివాసరావు,దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డి, తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, తదితరులు ఈ సమీక్ష సమావేశానికి హాజరయ్యారు.

## కాంగ్రెస్ పాలనలో అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డులు



**నార్కట్ పల్లి, ఆగస్టు 4 ( ప్రజా జ్యోతి):**

ప్రజా పాలనలో భాగంగా సోమవారం చెరువుగట్టు గ్రామంలో 40 మంది కి కొత్త రేషన్ కార్డులు, మరియు 70 మంది కుటుంబ సభ్యుల జత చేసినట్లు చెరువుగట్టు తాజా మాజీ సర్పంచ్ నేతగాని కృష్ణయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు అందజేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ పున్నపురాజు యాదగిరి, గ్రామ శాఖ అధ్యక్షుడు వారాల రమేష్, పిఏసిఎస్ డైరెక్టర్ గడుసు శశిధర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు రేగటి నవీన్ రెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శి నన్నూరి రవీందర్ రెడ్డి, రేషన్ డీలర్ కొండేటి వరలక్ష్మి వేణు, చీర లింగయ్య, మరియు యువజన పాల్గొన్నారు.

## తాటి చెట్టు పై నుండి పడి గీత కార్మికుడు మృతి




**వలిగొండ ఆగస్టు 4 ప్రజా జ్యోతి ప్రతినిధి**

మండల పరిధిలోని పహిల్వాన్ పురం గ్రామానికి చెందిన వట్టిపల్లి సుధాకర్(55) అనే గీత కార్మికుడు రోజు మాదిరిగా కల్లు గీయడానికి తాటి చెట్టును ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడడంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని కుమారుడు లింగస్వామి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని స్థానిక ఎస్సై వి.యుగంధర్ గౌడ్ సోమవారం విలేకరులకు తెలియజేశారు.


### వర్ర వెంకటరెడ్డి ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే భగత్

హాలియా,ఆగస్టు4 (ప్రజా జ్యోతి) : తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు మాజీ జిల్లా కౌన్సిలర్ల సంఘం అధ్యక్షుడు వర్ర వెంకటరెడ్డిగత కొన్ని రోజుల క్రితం ప్రమాదవశాత్తు గాయపడి కాలుకు గాయమై శస్త్ర చికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ సోమవారం మాజీ ఆప్కాబ్ చైర్మన్ యడవల్లి విజయేందర్ రెడ్డి తో కలిసి ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు.ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకొని విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కూరాకుల వెంకటేశ్వర్లు, పిడిగం నాగయ్య,పట్టణ పార్టీ అధ్యక్షుడు వడ్డే సతీష్ రెడ్డి,చెన్ను సుందర్ రెడ్డి,ఊర్లగోండ వెంకటయ్య,సురభి రాంబాబు,నడ్డి బాలరాజు,మాతంగి కాశయ్య, దుర్గారావు,పంగ లక్ష్మణ్,సైదాచారి, కిలారి కృష్ణ,మల్లికార్జున్,సతీష్ ఉన్నారు.

## జార?ండ్ మాజీ ముఖ్యమంత్రి శిబుసోరెన్ మృతి పట్ల గుత్తా సుఖేందర్ రెడ్డి సంతాపం

**నల్గొండ ఆగస్టు 04(ప్రజాజ్యోతి ప్రతినిధి):**

జార?ండ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, జార?ండ్ ముక్తిమోర్చా అధినేత శిబుసోరెన్ మృతి పట్ల తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ఆయన సంపూర్ణ మద్దతునిచ్చారని, ఆదివాసీలు, పేదలకు చేసిన సేవలు చిరస్మరణీయమని తన సంతాప సందేశంలో ఆయన పేర్కొన్నారు. రాజ్యసభకు 2 మార్లు ప్రాతినిథ్యం వహించిన రాజకీయ యోధుడని, జార్ఖండ్ ముఖ్యమంత్రిగా అన్ని వర్గాల ప్రజలకు విశేష సేవలందించారని తెలిపారు. ఆయన కుమారుడు, జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్,కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలుపుతూ, దివంగత నేత శిబుసోరెన్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రార్థించారు.



## వినతి పత్రం అందజేత



**వలిగొండ ఆగస్టు 4 ప్రజా జ్యోతి ప్రతినిధి**

సోమవారం సిపిఎం పొద్దుటూరు గ్రామ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ప్రజావాణి సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డికి, మరియు యాదగిరి గుట్ట డిపో మేనేజర్ కు ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని కల్పించాలి కోరుతూ వినతి పత్రం అందజేశారు. క్షౌర వృత్తిదారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి చెన్నారం మల్లేష్,సిపిఎం మండల కమిటీ సభ్యులు దుబ్బ లింగం మాట్లాడుతూ పొద్దుటూరు గ్రామానికి వెంటనే బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. గ్రామానికి బస్సు లేక ప్రొద్దుటూరు ఏదుల్లగూడెం గ్రామాల నుండి వలిగొండ మండల కేంద్రానికి మరియు జిల్లా కేంద్రానికి విద్యనుభ్యసించేందుకు కళాశాల,పాఠశాలలకు వెళ్లే విద్యార్థులకు రాకపోకలు కొనసాగించడానికి తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని వందల రూపాయల్ని ఖర్చు పెడుతూ చదువులు కొనసాగించాల్సి వస్తుందని ప్రొద్దుటూరు నుండి ఎదుల్లగూడెం స్టేజి వరకు రావడానికి 5 కిలోమీటర్లు నడవాల్సిన పరిస్థితి ఎదురవుతుందన్నారు. ఆర్టీసీ బస్సు సౌకర్యం లేక విద్యార్థులతో పాటు వివిధ పనులకు మరియు ప్రభుత్వ ఆఫీసులకు వెళ్లే ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని వెంటనే గతంలో నడిచిన ఆర్టీసీ బస్సును పునర్ ప్రారంభించి నడపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బస్సు వెంటనే ప్రారంభించకపోతే పొద్దుటూరు గ్రామ ప్రజలతోపాటు విద్యార్థులను యువతను సమీకరణ చేసి పెద్ద ఎత్తున ఆందోళన చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు,సిపిఎం గ్రామ శాఖ నాయకులు బత్తుల నరసింహ, పెద్ద బోయిన భీమరాజు, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు మైసొల్ల నరేందర్,తదితరు లు పాల్గొన్నారు.

## పట్టణంలో తడి – పొడి చెత్త విభజనపై అవగాహన

**ఆలేరు, ఆగష్టు 04(ప్రజా జ్యోతి)**

:ఆలేరు పట్టణంలో వంద రోజుల ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా సోమవారం తడి, పొడి చెత్త వేరు చేయుట పై మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో ప్రజలకు విస్తృతంగా అవగాహన కలిపించారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్, డైరెక్టర్ ఆదేశాలతో, జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ గారి సూచన మేరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు పట్టణంలోని ఏడవ వార్డులో తడి, పొడి చెత్తను వేరు చేయడం ఎంత ముఖ్యమో ప్రజలకు తెలియజేయడం, అలాగే సీజనల్ వ్యాధుల నివారణపై అవగాహన కల్పించడం జరిగింది.నిన్న రాత్రి కురిసిన అకాల వర్షానికి పదవ వార్డు ఎస్సీ కాలనీకి చెందిన సుక్క శ్రీకాంత్ ఇంటి పైకప్పు పై చెట్టు పడగా దానిని సిబ్బంది తొలగించినట్లు తెలిపారు. ఈ రోజు వనమహోత్సవం లో భాగంగా బహదూర్‌పేట మెయిన్ రోడ్డులో అవెన్యూ ప్లాంటేషన్‌ను మున్సిపల్ సిబ్బంది పరిశీలించారు. మొక్కలు నాటే విధానంపై వారికి సూచనలు, తగిన జాగ్రత్తలు తెలిపిన మున్సిపల్ కమిషనర్ బి. శ్రీనివాస్, మేనేజర్ బి. జగన్ మోహన్, వార్డు అధికారులు, పారిశుధ్య కార్మికులు, వనమహోత్సవ సిబ్బంది పాల్గొన్నారు.



# అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు

## నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



**రామన్నపేట,ఆగస్టు 4 (ప్రజా జ్యోతి)**

అర్హులైన ప్రతి పేదలకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయిస్తాం అని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు, సోమవారం నాడు రామన్నపేట మండలంలోని బాచ్చుపల, సూరారం, తుర్కపల్లి గ్రామంలో మంజూర్కైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మొదటి విడతలో ఇండ్లు మంజూరు కానీ పేదలు నిరాశ పడొద్దని రెండో దఫాలో కచ్చితంగా అందరికీ ఇండ్లు మంజూరు అవుతాయని తెలిపారు. అంతక ముందు మండలంలోని ఇంద్రపాలనగరం గ్రామంలో వలిగొండ రామన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత పశువైద్య శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో వలిగొండ రామన్నపేట మార్కెట్ కమిటీ చైర్మన్,వైస్ చైర్మన్లు భూక్య భీమా నాయక్, సిరిగిరెడ్డి మల్లారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు దిండిగల సత్తయ్య, పెద్దగోని వెంకటేశం,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంగుల వెంకట్ రాజి రెడ్డి, పున్న జగన్మోహన్, పూస బాల నరసయ్య, పూస బాల కిషన్, గుత్తా నర్సిరెడ్డి, ఎండి రెహాన్, బొక్క పురుషోత్తం రెడ్డి,గోదాసు పృధ్వీ రాజ్, ఎండి జమీరుద్దీన్, ఎండి అక్రమ్, గోదాసు శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యం

### పోలీస్ గ్రీవెన్స్ డే పలు ఫిర్యాదులను పరిశీలించిన ఎస్పీ

### బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం

### జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్



**నల్గొండ ఆగస్టు 4(ప్రజా జ్యోతి)**

ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే పోలీస్ గ్రీవెన్స్ డే లో బాగంగా ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 48 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని ఎస్పి వెల్లడించారు. ఎస్పీ ఆఫీస్ కి, పోలీస్ స్టేషన్ కి వచ్చే ఫిర్యాదు దారులు మధ్యవర్తులని తీసుకురావద్దని బాధితులు మాత్రమే వచ్చి ప్రత్యక్షంగా కలిసి ఫిర్యాదుకు సంబంధించిన విషయాలు తెలపాలని ఎస్పి తెలిపారు.

# మనస్థాపంతో యువకుడు ఆత్మహత్య

### కొందరి బెదిరింపు వల్లే చనిపోయాడంటూ తల్లి ఫిర్యాదు

**మిర్యాలగూడ,ఆగస్టు04,(ప్రజాజ్యోతి):**

మనస్థాపంతో యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డ సంఘటన ఆదివారం రాత్రి పట్టణంలోని ఇందిరమ్మ కాలనీలో జరిగింది. బాధిత కుటుంబ సభ్యులు, స్థానికులు తెలిపిన వివరాల మేరకు ఇందిరమ్మ కాలనీకి చెందికారు డ్రైవర్ గా పనిచేస్తున్న కేశ బోయిన కార్తీక్ (26) ఆదివారం రాత్రి ఇంట్లో ఎవరూ లేని సమయంలో చీరతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆలస్యం గా గమనించిన కుటుంబ సభ్యులు కిందికి దించేటప్పటికి మృతి చెందాడు. మృతుడు కార్తీక్ దామరచర్ల మండలం బొత్తల పాలెం గ్రామానికి చెంది, ప్రస్తుతం ఇందిరమ్మ కాలనీలో ఉంటున్న ఓ బాలికను ప్రేమించాడని, అది ఇష్టంలేని బాలిక తల్లి ఇటీవల మృతుడు కార్తీక్ పై ఫోక్సొ కేసు కూడా పెట్టిందని సమాచారం. ఈ కేసులో బెయిల్ పై బయటకు వచ్చిన కార్తీక్ ప్రేమించిన అమ్మాయి దూరం అవుతుందన్న మనస్తాపంతో కొద్దిరోజుల క్రితం పురుగుల మందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించగా, సకాలంలో కుటుంబ సభ్యులు కాపాడారు. కాగా ఆదివారం ఫ్రెండ్ బర్త్ డే పార్టీకి వెళ్లిన సందర్భంగా సదరు బాలికకు ఇష్టం లేని పెళ్లి చేసేందుకు ఆమె కుటుంబం ప్రయత్నిస్తుందని తెలియడంతో మనస్థాపానికి గురైనాడని, ఇదే విషయంలో వేణుగోపాల స్వామి, చింటూ అనే వ్యక్తులు బెదిరించడంతో తన కుమారుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడని మృతుడి తల్లి సుజాత వన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



# నార్కట్ పల్లిలో గంజాయి స్మగ్లర్లు అరెస్ట్

**నార్కట్ పల్లి, ఆగస్టు 4 ( ప్రజా జ్యోతి ):**

శివారులోని జాతీయ రహదారిపై పోలిసులు తనిఖీలు నిర్వహిస్తున్న గంజాయి తరలిస్తున్న నలుగురు వ్యక్తులను అరెస్ట్ చేశారు.ఒడిశాలోని మాల్కాన్ గిరి నుండి హైదరాబాద్ కు రెండు బైకులపై7కేజీల గంజాయిని తరలిస్తుండగా ఓ మైనర్ తో పాటు మరో ముగ్గురిని పోలీసులు పట్టుకున్నారు. నిందితులు ఒడిశాకు చెందినవారిగా డీఎస్పీ శివరాం రెడ్డి తెలిపారు.ఆయన వెంట సిఐ నాగరాజు,ఎస్ఐ క్రాంతి కుమార్ ఉన్నారు.



# ప్రజా పాలనలో ప్రతి పేద వానికి ఇందిరమ్మ ఇల్లు సొంతం

**తుంగతుర్తి, ఆగస్టు 4, (ప్రజా జ్యోతి):**

కాంగ్రెస్ ప్రజా పాలనలో ప్రతీ పేదవానికి ఇందిరమ్మ ఇల్లు సొంత మవుతుందని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని గొట్టిపర్తి గ్రామంలో ఐత కవిత లబ్ధిదారురాలి ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ రైతు కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్ తో కలిసి ముగ్గు పోసి వారిని ఆశీర్వదించారు. అనంతరం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఇల్లు లేక పేదలు ఇబ్బందులు పడ్డారన్నారు. రాష్ట్రం ఏర్పడితే దళితులకు మూడు ఎకరాల భూమి, పేదలకు డబుల్ బెడ్ రూం ఇల్లు, నీళ్లు, నిధులు, నియామకాలు వస్తాయని చెప్పిన కేసీఆర్ ప్రజలను మోసం చేశారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీ ల్లో ఒక్కోటి అమలు చేస్తున్నారన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడిన ఆరు నెలల కాలంలో 56 వేల కొలువులు ఇచ్చారని తెలిపారు. పేదలకు కావాల్సిన ఇల్లు, కడుపు నిండా తినడానికి సన్నబియ్యంతోపాటు అర్హులందరికీ రేషన్ కార్డులు, రైతు భరోసా అందజేస్తున్నారన్నారు. గ్రామంలోని కేతిరెడ్డి కాల్వ మరమ్మత్తుకు మంజూరైన



రూ. 5 కోట్ల 58 లక్షల రూపాయలతో త్వరలోనే ఆ పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. గొట్టిపర్తి గ్రామంలో ఇప్పటికే 40 లక్షల రూపాయలను మంజూరు చేసి సీసీ రోడ్ల తో పాటు మట్టి పనులు చేసినట్లు తెలిపారు. గ్రామస్తుల సహకారంతో త్వరలో ఈ గ్రామంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, ఎంపీడీవో శేష్ కుమార్, గ్రామ ప్రత్యేక అధికారి రవి ప్రసాద్, ఎంపీఓ సందీప్, హౌసింగ్ డి ఇ జబ్బా రహమత్,ఏఈ పూజ,గ్రామ కార్యదర్శి పాల్గొన్నారు.

# అభివృద్ధికి దాతల సహకారం అవసరం.!

**హాలియా,ఆగస్టు4(ప్రజా జ్యోతి) :**

హాలియా పట్టణంలోని శ్రీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధికి భక్తుల సహకారం అవసరమని దేవాలయ కమిటీ సభ్యులు అభిప్రాయపడ్డారు. దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం సమావేశం నిర్వహించారు.దాతల సహకారంతో నిర్మించిన దేవాలయానికి విచ్చేసే భక్తులకు సౌకర్యాలు కల్పించాలని చర్చించారు.అనంతరం దేవాలయ కమిటీ అధ్యక్షుడు చేరుపల్లి ముత్యాలు మాట్లాడుతూ దేవస్థానానికి చెందిన జులై నెల వరకు నిల్వ ఉన్న డబ్బులు రూ.418,773 లు ఉండగా ఖర్చుల నిమిత్తం రూ.3,24,881 లు పోగా మిగులు నిల్వ ఉన్నట్లు వివరించారు.ఈ ప్రాంత భక్తులకు ధార్మిక,ఆధ్యాత్మిక,భక్తి కార్యక్రమాలు జరిగే విధంగా ఆలయ ప్రాంగణంలో సంబంధిత వాతావరణం కల్పించాలని కమిటీ భావించినట్లు పేర్కొన్నారు.దాతలు భక్తుల సహాయంతో దేవాలయాన్ని మరింత అభివృద్ధి పరుస్తామని తెలిపారు.కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బందిలి పెద్ద సైదులు, పిల్లి తిరుపతయ్య,మాధవరం నరేందర్ రావు,బైరు యాదగిరి, గంజి సాంబయ్య,గోపిశెట్టి తదితరులు పాల్గొన్నారు.



# చర్లగూడెం ప్రాజెక్టు నిర్మాణంతో పాటే రాచకొండ లిఫ్టు ఏర్పాటు కావాలి

## రాచకొండ లిఫ్టుల తోనే సంస్థాన్ నారాయణపురం చౌటుప్పల్ మండలాలకు సాగునీరు

## మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి వినతి పత్రం ఇచ్చిన కాంగ్రెస్ నేతలు



**సంస్థాన్ నారాయణపురం, ఆగస్టు 04, (ప్రజాజ్యోతి) :**

చర్లగూడెం ప్రాజెక్టు నిర్మాణంతో పాటే రాచకొండ లిఫ్ట్ లను ఏర్పాటు చేస్తేనే సంస్థాన్ నారాయణపురం, చౌటుప్పల్ మండలాలకు సాగునీరు వస్తుందని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని కాంగ్రెస్ నాయకులు కోరారు. సోమవారం మునుగోడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు మందుగుల బాలకృష్ణ నేతృత్వంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చిన నాటి నుంచి నేటి వరకు ఫ్లోరిన్ నీటితో బాధపడుతూ సాగునీరు లేక మునుగోడు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గత పది సంవత్సరాల క్రితం డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులో భాగంగా చర్లగూడెం ప్రాజెక్టు నిర్మాణం పనులు అప్పటి కెసిఆర్ ప్రభుత్వం ప్రారంభించారని తెలిపారు. నాటి నుంచి నేటి వరకు సరియైన నిధులు విడుదల చేయకుండా పనులు మంజూరు చేయకుండా నీటిని కేటాయించకుండా ఈ ప్రాజెక్టుపై నిర్లక్ష్యంగా వ్యవహరించారని తెలిపారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నందున ప్రజలు ఈ ప్రాజెక్టు కోసం ఎదురుచూస్తున్నారు అన్నారు. ఈ ప్రాజెక్టు చివరలో నిర్మిస్తున్న చర్లగూడెం రిజర్వాయర్ ద్వారా రాచకొండ గుట్టల పైకి లిఫ్టును ఏర్పాటు చేసి సంస్థాన్ నారాయణపురం చౌటుప్పల్ మండలాలకు సాగునీరు అందివ్వాలని కోరారు. రాచకొండ లిఫ్టులు ఏర్పాటు చేయకుంటే ఈ రెండు మండలాలకు సాగునీరు రాదని ఎమ్మెల్యేకు వివరించారు. ప్రాజెక్టు పనులతో పాటు రాచకొండ లిఫ్టు ప్రాజెక్టు ను మంజూరు చేసి సమాంతరంగా పనులు చేయాలని కోరారు. లేదంటే మా రెండు మండలాలు ఎడారిగా మారే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నోముల మాధవరెడ్డి, మెగా వత్ బిచ్చ నాయక్, గూడే మల్లేష్, రెడ్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సాక్షి గణపతి ఉత్సవ కమిటీ వారు బోనాలు పండుగ

**కోదాడ టౌన్, ఆగస్టు 4 (ప్రజా జ్యోతి):**

కోదాడ 22 వ వార్డులోని స్వాతి అపార్ట్మెంట్ వద్ద నుండి పెరిక హాస్టల్ వద్ద గల పెద్దమ్మ తల్లి గుడి వరకు ఊరేగింపు నిర్వహించి అమ్మవారికి బోనం మరియు నైవేద్యం సమర్పించారు... ఉత్సవాలలో పోతురాజులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.. ఇట్టి కార్యక్రమంలో 22వ వార్డు పెద్దలు తూనం కృష్ణ గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి , పత్తిపాక జనార్దన్ , మధు ,అలీ కమిటీ సభ్యులు మేకల సందీప్, పురుషోత్తం, అక్షయ్, ఉదయ్ సాయి, మణికంఠ, వంశీ, వినయ్, మణిదీప్, ప్రసన్న బాబు, రాజా, నవీన్, భరత్, శంకర్, జానీ, యువరాజ పాల్గొన్నారు



# కన్న ఊరి కోసం సమస్యలపై పోరాటం

## మంజూరైన 30 పడకల ఆసుపత్రిని వెంటనే గ్రామంలో నిర్మించాలి

## సమస్యలను పరిష్కరించుకుంటే స్థానిక ఎన్నికలను బహిష్కరిస్తాం

## కలెక్టర్ దృష్టికితీసుకు వెళ్లేందుకు రావులపల్లి నుండి పాదయాత్ర.... సామాజిక కార్యకర్త చింతయ్య




**తుంగతుర్తి, ఆగస్టు 4,(ప్రజా జ్యోతి):**

గ్రామంలో నెలకొన్న మౌలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ రావులపల్లి గ్రామానికి చెందిన ఓ సామాజిక కార్యకర్త చింతకుంట్ల చింతయ్య సోమవారం మండల పరిధిలోని రావులపల్లి గ్రామం నుండి సూర్యాపేట కలెక్టర్ కార్యాలయానికి పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గతంలో రావుల పల్లి గ్రామానికి మంజూరైన 30 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రం మంజూరైన ప్రభుత్వ భూమి లేదనే సాకుతో అధికారులు వెంబడి గ్రామంలో పల్లె దవఖానాలు సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని నిర్వహిస్తున్నారని అన్నారు. నియోజకవర్గంలో తుంగతుర్తి మండల పరిధిలోని రావులపల్లి గ్రామంలో అధికారులు అభివృద్ధి మరిచారని అన్నారు. గ్రామములో కుంటుబడ్డ అభివృద్ధి గురించి సూర్యాపేట జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం ఇవ్వడానికి మండల పరిధిలోని రావులపల్లి గ్రామం నుండి సూర్యాపేటకు సోమవారం తాను పాదయాత్రగా బయలుదేరుతున్నానని అన్నారు. ఈ తుంగతుర్తి నియోజకవర్గాన్ని పరిపాలించిన దళిత ఎమ్మెల్యేలు ఉన్నప్పటికీ అభివృద్ధిలో మాత్రం మా గ్రామం విలువేయబడ్డదని ఆవేదన వ్యక్తం చేశారు. నాటి ప్రభుత్వం నుండి నేటి వరకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలైన మూడు ఎకరాల భూమి, దళిత బంధు, ఇంటింటికి మిషన్ భగీరథ నీళ్లు, ఇప్పటివరకు గ్రామంలో రాలేదని అన్నారు. నియోజకవర్గ ఏర్పడిన నాటినుండి గ్రామంలో సొంత అంగన్వాడి భవనం లేక అద్దె భవనంలోనే కొనసాగుతుందని అన్నారు. గ్రామానికి మంజూరైన ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సరైన వసతి లేక పక్క గ్రామీణ వెంపటి లో కొనసాగుతుందని అన్నారు. మా గ్రామంలో ఇప్పటివరకు కుల సంఘాల భవనాలు లేవు గ్రామానికి రావడానికి సరైన రోడ్డు సౌకర్యం లేదు,ఒక పశు వైద్యశాల లేదు, పూర్తిస్థాయిలో మురుగు కాలువలు లేక అవస్థలు పడుతున్నారని ఇవన్నీ స్థానిక నాయకులకు, పరిపాలిస్తున్న నాయకులకు కనబడటం లేదా అని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో వచ్చినటువంటి ఇందిరమ్మ ఇండ్లలో సైతం నిజమైన అర్హులకు న్యాయం జరగటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ఎక్కడ అభివృద్ధి జరిగిందో పరిపాలకులు చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటికైనా గ్రామానికి మంజూరైన 30 పడకల ఆస్పత్రిని నిర్మించాలని లేదంటే వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలను బహిష్కరిస్తామని తెలిపారు. వీటన్నిటిపై సూర్యాపేట జిల్లా కలెక్టర్ కు వినతి పత్రానికి ఇవ్వడానికి వెళుతున్న నాకు ఎక్కడికక్కడ స్థానికులు సహాయ సహకారాలు అందించాలని కోరారు.

# ఏరియా ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి

## వైద్యులు ఎల్లప్పుడూ రోగులకు అందుబాటులో ఉండాలి

## ఎమ్మెల్యేగా హాస్పిటల్ కి ఎప్పుడు నా సహకారం ఉంటుంది ఎమ్మెల్యే

**నాగార్జున సాగర్ ఆగస్టు 4 (ప్రజా జ్యోతి)**

ఏరియా హాస్పిటల్ లో ఏ సమస్య ఉన్న ఎమ్మెల్యేగా నా పూర్తి సహకారం ఉంటుంది, వైద్యులు ఎల్లప్పుడూ రోగులకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలి నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి అన్నారు,సోమవారం నాగార్జునసాగర్ ఏరియా కమల నెహ్రూ హాస్పిటల్ లో ఆకస్మిక తనిఖీలు చేసిన ఎమ్మెల్యే,ఈ సందర్భంగా ఆర్ఎంఓ భాను ప్రసాద్ నాయక్ తో కలిసి వార్డులను సందర్శించి రోగులతో మాట్లాడి సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకున్నారు. వైద్యులు సిబ్బంది యొక్క హాజరు వివరాలను పరిశీలించారు,ఈ సందర్భంగాఎమ్మెల్యే మాట్లాడుతూ వైద్యులు ఎల్లప్పుడూ రోగులకు అందుబాటులో ఉండాలి రాష్ట్ర ప్రభుత్వం వైద్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుంది,రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మెరుగైన వైద్యసేవలు అందించాలని అన్నారు, హాస్పటల్ లో ఏ సమస్య ఉన్న ఎమ్మెల్యే గా నా పూర్తి సహకారం ఉంటాయని వెల్లడించారు,ఆసుపత్రిలో మందుల కొరత లేకుండా స్టాక్ పూర్తికాక ముందే ఇండెంట్ చేసి మందులను తెప్పించుకోవాలన్నారు వైద్యులు,సిబ్బంది సమయపాలన పాటిస్తూ విధులలో నిర్లక్ష్యం వహించకుండా రోగులకు సకాలంలో చికిత్స అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కర్ణాటక లింగారెడ్డి,యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, పగడాల నాగరాజు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు





# బీజేపీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాధినేని శ్రీనివాస్



**వేములపల్లి ఆగష్టు 4 ప్రజా జ్యోతి**

వేమలపల్లి మండలం శెట్టిపాలెం గ్రామంలో సోమవారం బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు పెద్దమాం భరత్ ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన బిజెపి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమముకు ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాదినేని శ్రీనివాసరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు గ్రామంలోని ప్రతి ఇంటికి తిరుగుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకులు సాధినేని శ్రీనివాస్ రావు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి బిజెపితో మాత్రమే సాధ్యమని కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం నేరుగా గ్రామ పంచాయతీలకు నిధులు ఇవ్వడం ద్వారా బిజెపి ప్రభుత్వానికి గ్రామాలపై ఉన్న చిత్తశుద్ధికి నిర్దర్శనమని తెలిపారు. పూర్వం ప్రధానమంత్రి స్థాయిలో ఉన్న రాజీవ్ గాంధీ మాట్లాడుతూ గ్రామాలకు11 రూపాయలను కేంద్రం కేటాయిస్తే అది కింది స్థాయికి వెళ్ళేవరకు రెండు రూపాయలు మాత్రమే అందుతుంది అని ఆవేదన వ్యక్తం చేస్తే అలా దుర్వినియోగం కాకుండా నేరుగా గ్రామపంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం నిధులు ఇస్తుందని ఆయన పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించాలని కేంద్ర ప్రభుత్వ నిధులు ద్వారా గ్రామ పంచాయతీల అభివృద్ధి చేస్తామని ప్రతి ఒక్క కార్యకర్త ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు వివరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బంటు సైదులు అసెంబ్లీ కన్వీనర్ సజ్జన నాగిరెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు చిర్ర సాంబమూర్తి కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు చలమల్ల సీతారాం రెడ్డి, జవ్వారి సత్యనారాయణ మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి పందిరి భాగ్యమ్మ బిజెపి జిల్లా నాయకులు జానకిరామ్ రెడ్డి,బిజెపి మండల పార్టీ నాయకులు పెదమాం ప్రసాద్, మజ్జిగపు రాంరెడ్డి, మాతంగి ప్రభాకర్, అనిల్,మహేష్, సతీష్, నరేష్, గౌతమ్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**తుర్కపల్లి మండలం, ఆగష్టు 04(ప్రజా జ్యోతి)**

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన తుర్కపల్లి మండలం రుస్తాపూర్ గ్రామంలో సోమవారం జరిగింది..పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వరంగల్ పట్టణానికి చెందిన దేవరకొండ రాకేష్( 28) భువనగిరి పట్టణ కేంద్రంలో యాక్సిస్ బ్యాంకు లో ఉద్యోగిగా పనిచేస్తున్నాడని, తన సహ ఉద్యోగి హరీష్ తో కలిసి తుర్కపల్లి మండల కేంద్రంలో కస్టమర్తో మాట్లాడి తిరిగి భువనగిరికి పల్సర్ బైక్ మీద వెళు తుండగా రుస్తాపురం గ్రామ ప్రాంతంలో మార్గమధ్యంలో అకస్మాత్తుగా ఒక గేదె రోడ్డుకు అడ్డంగా రావడంతో బండి కంట్రోల్ తప్పి కింద పడిపోగా వెనకాల కూర్చున్న రాకేష్ కు తీవ్ర గాయాలై ఆసుపత్రికి తరలిస్తుండగా మరణించాడు. బండి నడుపుతున్న హరీష్ కి హెల్మెట్ ఉండడం వల్ల స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. రాజేష్ భార్య శ్రీజ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తక్యుద్దీన్ తెలిపారు



# ' ఇందిరమ్మ ' లక్ష్యానికి సిమెంట్ కంపెనీ లు సహకరించాలి....!

### – ప్రత్యేక సమావేశంలో కోరిన ఎమ్మెల్యే

### ఈనెల 7నుండి అందుబాటు ధరలో కావలసినంత ఇసుక

**మిర్యాలగూడ, ఆగష్టు 04,(ప్రజాజ్యోతి):**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ గృహ నిర్మాణాల లక్ష్యసాధనలో స్థానిక సిమెంట్ కంపెనీలు సహకరించాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ ఆర్) సిమెంట్ కంపెనీల అధికారులను కోరారు. సోమవారం పట్టణంలోని స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. పేదల సొంతింటి కల నిజం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం మిర్యాలగూడ నియోజకవర్గానికి 3500 ఇందిర మైండ్లను మంజూరు చేసిందని, వికలాంగులు వితంతువుల కొరకు మరో 1,500 ఇండ్లు అదనంగా మంజూరు చేయడం జరిగిందన్నారు. ఒక్కొక్క ఇందిరమ్మ ఇంటికి సుమారుగా 255 సిమెంట్ బస్తాల అవసరం ఉంటుందని, మొత్తం 500 ఇందిరమ్మ ఇండ్లకు సుమారు 13 లక్షల సిమెంట్ బస్తాలు అవసరమవుతాయని అన్నారు. వీటి నిర్మాణం కోసం స్థానిక సిమెంట్ కంపెనీలైన ఆదాని(పెన్నా), అల్ట్రాటెక్ ( ఇండియా సిమెంట్) కంపెనీలు మార్కెట్ ధర కంటే తక్కువగా పేదవాళ్లు కొనుగోలు చేసుకునే విధంగా అందించేందుకు తోడ్పాటు ఇవ్వాలన్నారు. స్థానిక గ్రామాల అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతున్న సిమెంట్ ఫ్యాక్టరీల యాజమాన్యం, తక్కువ ధరకు సిమెంట్ అందించడం వలన నిరుపేదలైన లబ్ధిదారులకు మేలు జరుగుతుందని అన్నారు. ఈ నెల ఏడు నుండి తక్కువ ధరకే ఇసుక ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తున్నామని ఏడో తారీఖు వరకు సిమెంట్ కంపెనీలు కూడా తక్కువ ధరకు సిమెంటు అందించేలా కృషి చేయాలంటూ ఆయా సిమెంట్ కంపెనీల ప్రతినిధులకు రాతపూర్వకంగా వినతి పత్రం



అందజేశారు.

**ఈనెల 7న, శాండ్ బజార్ ప్రారంభం:-**

ఇసుక కొరతను నివారించేందుకు అధికారుల ఆధ్వర్యంలో మిర్యాలగూడ పట్టణంలోని చింతపల్లి బైపాస్ లో శాండ్ బజార్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఈనెల 7 న తెలంగాణ మైనింగ్ శాఖ ఎం డి భవేష్ మిశ్రా ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే బిఎల్ఆర్,సబ్ కలెక్టర్ తెలిపారు.ఆరోజు నుండి అమ్మకాలు ప్రారంభించనున్నట్లు తెలిపారు. టన్నుకు రూ,1250 చొప్పున ప్రజలకు కావలసినంత ఇసుక అందించేందుకు ఏర్పాట్లుజరుగుతున్నాయన్నారు. ఇసుక అవసరం ఉన్న వారు ఆన్లైన్లో బుక్ చేసుకుని కావలసినంత ఇసుకను నిరభ్యంతరంగా తీసుకువెళ్ళవచ్చు అన్నారు. దీనివలన ఇసుక కోసం అధిక ధర వెచ్చించి బ్లాక్ మార్కెట్ ను ఆశ్రయించే అవసరం ఉండదన్నారు. అదే సమయంలో ఇసుక అక్రమ దందారాయులకు కళ్లెం పడుతుందని అన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం, సొంత గూడు ఏర్పాటు కోసం జరిగే ఈ అభివృద్ధి కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదానీ సిమెంట్ యూనిట్ హెడ్ సుబ్బు లక్ష్మణన్, అల్ట్రాటెక్ యూనిట్ హెడ్ మహేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# చెరువులను కబ్జా చేస్తే ఊరుకునేది లేదు

### ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

### చెరువుకబ్జాలను పరిశీలించడానికి కంప చెట్లని లెక్కచేయకుండా కాలినడకన ప్రయాణం

**మునుగోడు, ఆగష్టు, 04, (ప్రజా జ్యోతి )**

మునుగోడునియోజకవర్గంలో చెరువులను కబ్జా చేస్తే ఊరుకునేది లేదని మనుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి హెచ్చరించారు.సోమవారం ఉదయం మునుగోడు పట్టణాన్ని అనుకొని ఉన్న పెద్ద చెరువును మార్నింగ్ వాక్ చేసుకుంటూ పరిశీలించారు,395,ఎకరాలు ఉన్న మునుగోడు పెద్ద చెరువు మొత్తం కబ్జాకు గురైందని స్థానిక నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా పెద్ద చెరువును, చెరువు కట్టను, అలుగును పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్థానిక తహసిల్దారు, సర్వేయర్ స్థానిక ఎంపీడీవోలతో కలిసి కట్ట మీదే రెవెన్యూ మ్యాప్ ను పరిశీలించారు.చెరువులు నిండుగా ఉంటే జీవజాతులు సంతోషంగా ఉంటాయని జీవజాతులన్నీ ఉన్నచోట జీవై వైవిధ్యం ఉట్టి పడుతుందన్నారు బ్రాహ్మణ వెల్లంల రిజర్వాయర్ నుండి లింకు కాలువల ద్వారా అన్ని చెరువులు నింపే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నాం అన్నారు జీవవైవిద్యానికి చెరువులు అని తెలిపారు రెవిన్యూ రికార్డులు, రెవెన్యూ మ్యాప్ ప్రకారం చేపట్టాల్సిన పనులను అధికారులకు సూచించారు.మొత్తంగా ఎంగేజ్మెంట్ సర్వే నిర్వహించి చెరువు కబ్జాకు గురైతే ఆ కబ్జా చేసిన వారికి నోటీసులు పంపించి



చెరువు బార్డర్స్ ఫిట్ చేయాలనీ ఆదేశించారు చెరువు కట్టను స్ట్రెంతెన్ చేసి వెడల్పు చేయాలన్నారు చెరువు లోపలి భాగం వరకు లోతుగా మట్టిని తొలగించి చెరువు నిండుగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు రాబోయే కాలంలో చెరువులను సుందరీకరణ చేస్తామని నల్గొండ రోడ్డు నుండి నార్కెట్పల్లి రోడ్డు వరకు కట్టమీదగా రోడ్డు వెడల్పు పనులు కూడా చేపడుతామని అన్నారు చెరువు ల్యాండ్ తో పాటు ఎఫ్టిఎల్ ల్యాండ్ ఎంత ఉంది అనేది కూడా నివేదిక సమర్పించాలని స్థానిక తాసిల్దార్ కి ఆదేశించారు ఆయన వెంట మునుగోడు ఇంచార్జి తహసీల్దార్ నెలపట్ల నరేష్, ఇన్చార్జి ఎంపీడీవో విజయభాస్కర్, నీటిపారుదల శాఖ డి.ఈ ప్రేమ్ కుమార్, సర్వేయర్ నాగేశ్వరరావు,యువజన కాంగ్రెస్ నల్గొండ జిల్లా అధ్యక్షుడు మేకల ప్రమోద్ రెడ్డి, మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న, పట్టణ అధ్యక్షులు ఆరెళ్ళ సైదులు, మాజీ ఎంపీపీ కర్నాటి స్వామి మాజీ యువజన కాంగ్రెస్ నల్గొండ జిల్లా అధ్యక్షుడు పాల్వాయి జితేందర్ రెడ్డి,మాజీ ఎంపిటిసి పందుల భాస్కర్, జక్కలి శ్రీను యాదవ్ జిట్టగోని సైదులు దుబ్బ పాల్గొన్నారు.



# శ్రీవిద్యాలయ పాఠశాల ముగ్గురు విద్యార్థులకు రాష్ట్ర స్థాయిలో అవకాశం

**-జిల్లా స్థాయి యోగా పోటీలలో విజయం**

**-సెప్టెంబర్‌లో ఆదిలాబాద్ జిల్లాలో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక**




**నిడమానూరు ,ఆగష్టు 04(ప్రజాజ్యోతి):**

శీవిద్యాలయ పాఠశాలలోని ముగ్గురు విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో అవకాశం దక్కదని పాఠశాల ప్రిన్సిపాల్ వహిద్ హలి తెలిపారు.నిడమనూరు మండలంలోని వెంకటాపురం స్టేజీ సమీపంలోని శ్రీ విద్యాలయం పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు జిల్లా స్థాయి యోగా పోటీలలో అద్భుత ప్రతిభ కనబర్చారు. వారి ప్రతిభను గుర్తించి పీ. శివ ప్రసాద్ 4వ తరగతి,ఆర్. హేమంత్ కుమార్, 5వ తరగతి,3. యం. లాస్య 4వ తరగతి ఈ ముగ్గురు విద్యార్థులను సెప్టెంబర్‌లో ఆదిలాబాద్ జిల్లాలో జరగనున్న రాష్ట్ర స్థాయి యోగా పోటీలకు ఎంపిక చేశారు.అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు . అనంతరం ఆయన మాట్లాడుతూ “యోగా అనేది విద్యార్థులలో శారీరక మరియు మానసిక స్థైర్యాన్ని పెంపొందించేందుకు ఎంతో అవసరం ఉందన్నారు.మా విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో పాల్గొనడం గర్వకారణమని పేర్కొన్నారు.అదేవిధంగా విద్యార్థులకు శిక్షణ అందించిన శారీరక విద్యా ఉపాధ్యాయులు,స్కూల్ సిబ్బంది వారి విజయాన్ని అభినందించారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయండి : కలెక్టర్ హనుమంతరావు

చౌటుప్పల్, ఆగస్టు 4 ( ప్రజా జ్యోతి ) : ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అధికారులను ఆదేశించారు.సోమవారం చౌటుప్పల్ మండలం ఎస్. లింగోటం గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇండ్ల నిర్మాణ ప్రక్రియను దశల వారీగా పూర్తి చేసిన వెంటనే ఫొటోలు ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేసి బిల్లులు చెల్లించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. లబ్ధిదారులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు.ఏమైనా సమస్యలుంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శేఖర్ రెడ్డి, ఎంపీడీవో సందీప్ కుమార్, డిఈ నాగేశ్వరరావు, ఏఈ రాజీవుద్దీన్ పాల్గొన్నారు.



# సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి - ఎస్సై సందీప్ రెడ్డి

**డ్రగ్స్, సైబర్ నేరాలపై అవగాహన సదస్సు**

**పోలీసు కళాబృందం తో అవగాహన కార్యక్రమం**

**చింతలపాలెం ఆగస్టు 4 (ప్రజా జ్యోతి) :**

- డ్రగ్స్, సైబర్ నేరాల పట్ల విద్యార్థులు, యువత పూర్తి అవగాహన కలిగి ఉండాలని చింతలపాలెం ఎస్సై సందీప్ రెడ్డి అన్నారు. చింతలపాలెం మండల కేంద్రంలోని శ్రీమతి సీత మెమోరియల్ హైస్కూల్ లో డ్రగ్స్, సైబర్ నేరాల పై ఎస్సై సందీప్ రెడ్డి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. పోలీసు కళాబృందం వారు ఆటపాటలతో డ్రగ్స్, సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ సైబర్ నేరాలపై, గంజాయి, డ్రగ్స్, మత్తు మందులు వంటి చట్ట వ్యతిరేక చర్యలపై కఠిన




చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. విద్యార్థులు అంతర్జాలాన్ని విజ్ఞానం పెంపొందించుకోవడం కోసం మాత్రమే వినియోగించుకోవాలని సూచించారు. సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని, ఫోన్ లలో ఓటీపీ, పేటీఎం, గూగుల్ పే, ఫోన్ పే, కేవైసీలను అప్‌డేట్ చేయమని వచ్చే మెసేజ్ లకు స్పందించకూడదన్నారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు 1930 టోల్ ఫ్రీ నంబర్ కు డయల్ చేయాలన్నారు. ఆకతాయిలు ఎవరైనా మహిళలను, విద్యార్థినులను వేధింపులకు గురి చేస్తే సూర్యాపేట షీ టీం నెంబర్ 8712686056 సమాచారం ఇవ్వాలని, బాధితుల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారు. వ్యక్తిగత ఫోటోలను డిపి లుగా పెట్టుకోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ థామస్, అధ్యాపక బృందం, కానిస్టేబుళ్లు కవిరాజు, రవి, చంద్రయ్య, ప్రేమ్ చంద్, కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య, సభ్యులు గోపయ్య, చారి, నాగార్జున, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి గ్రీవెన్స్ డే.తహసిల్దార్



**నాగారం ఆగస్టు 4 ప్రజా జ్యోతి.**

ప్రజా సమస్య ల పరిష్కారానికి గ్రీవెన్స్ డే నిర్వహిస్తున్నట్లు తహసిల్దార్ హరి కిషోర్ శర్మ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో నిర్వహించే గ్రీవెన్స్ డే ను ప్రజలకు అందుబాటులోకి ఉండే విధంగా మండల కేంద్రం లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.గ్రీవెన్స్ డే ప్రతి సోమవారం ఉదయం 10.30 నుండి 1.00 వరకు అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉంటారు అని అన్నారు.సమస్య ఉన్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ఎంపిడిఓ మారయ్య ఏ ఓ కృష్ణ కాంత ఎం ఈ ఓ ప్రభాకర్ ఆర్ డబ్ల్యు ఎస్ ఏ ఈ ఈ చందన ఇరిగేషన్ ఏ ఈ ఈ హరిక నవీన్ ఐకేపీ సి సి జి.గిరి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముత్యాలమ్మ తల్లి ఆలయ విగ్రహ పతిష్ట మహోత్సవం

**మిర్యాలగూడరూరల్,ఆగస్టు 04, ( ప్రజాజ్యోతి ):**

మిర్యాలగూడ మండలం కాల్వపల్లి గ్రామములో శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ తల్లి ఆలయ విగ్రహ పతిష్ట మహోత్సవ కార్యక్రమం సోమవారం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమ మునకు మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చింత రెడ్డి శ్రీనివాస్ రెడ్డి లు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ముత్యాలమ్మ తల్లి దయతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమములో జెట్టి లింగయ్య, తలకోప్పుల సైదులు, బిక్షా నాయక్, రామరాజు, చెన్నబోయిన వీరయ్య, పయిడిమర్రి నరసింహ రావు, గ్రామస్తులుతదితరులు ఉన్నారు.



# తల్లిపాలు బిడ్డకు ఎంతో ప్రయోజనకరం

**-ఐసిడిఎస్ సూపర్వైజర్ బెజవాడ సరిత**



**మునగాల ఆగస్టు 04 (ప్రజా జ్యోతి):-**

మునగాల మండల కేంద్రంలోని అంగనవాడి-4 లో తల్లిపాల వారోత్సవం కార్యక్రమంలో భాగంగా తల్లిపాలు బిడ్డలకు త్రాగించడంపై గర్భిణీ స్త్రీలకు ఐసిడిఎస్ సూపర్వైజర్ బెజవాడ సరిత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అమ్మ పాలు బిడ్డకు అమృతం లాంటివి అని బిడ్డను ప్రసవించిన తల్లి నుండి మొదటి గంటలో వచ్చే పాలు బిడ్డకు మొదటి టీకా తో సమానమని, బిడ్డ జన్మించిన మొదటి ఆరు నెలలు తల్లిపాలు ఇవ్వడం చాలా శ్రేయస్కరం అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలు, బాలింతలు, అంగన్వాడీ టీచర్లు, సంధ్యారాణి, మాణిక్యం ,ఎల్లమ్మ, కమల ,రూప,మని ,ఆశ వర్కర్లు వనజ పాల్గొన్నారు.

## యువత స్వయం ఉపాధిలో ముందుండాలి

**మోతె ఆగస్టు 4( ప్రజా జ్యోతి )**

మోతె మండల పరిధిలోని రావిపహాడ్ గ్రామంలో యువ వ్యాపారవేత్త గుణగంటి కరుణాకర్ గౌడ్ స్వీయ ప్రేరణతో నూతనంగా ఏర్పాటు చేసుకున్న శ్రీ శ్రీనివాస చికెన్ సెంటర్ ను మండల బీఆర్ఎస్ నాయకులు కారింగుల శ్రీనివాస్ గౌడ్ సోమవారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ %-%“ఉపాధి కోసం ఎదురు చూడకుండా యువత స్వయం ఉపాధి మార్గంలో ముందడుగు వేయాలని. గుణగంటి కరుణాకర్ గౌడ్ చేసిన ఈ ప్రారంభం మరెంతో మందికి ఆదర్శంగా నిలవాలని. గ్రామీణ ప్రాంతాల్లో కూడా యువత వ్యాపార రంగంలోకి రావడం అభినందనీయం” అన్నారు.ఈ కార్యక్రమంలోమాజీ సర్పంచ్ కొటేష్, యాలమంచి, కుక్కడం బిక్షం, తండు సంజీవ,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొని కరుణాకర్ గౌడ్ కు అభినందనలు తెలిపారు.



## ఇద్దరు హెడ్ కానిస్టేబుల్స్ సస్పెన్షన్

**పెన్ పహాడ్ మండలం ఆగస్టు 4(ప్రజా జ్యోతి):**

భూతగాదాలో కొందరిపై దాడికి పాల్పడిన కేసులో 12వ బెటాలియన్ అన్యపర్తి లోని హెడ్ కానిస్టేబుల్స్ విధులు నిర్వహిస్తున్న నేరేడుచర్ల మండలం బక్కయ్య గూడెం గ్రామానికి చెందిన శణం లక్ష్మణరావు,నాగేంద్రబాబు ను సస్పెండ్ చేస్తూ కమాండెట్ వీరయ్య ఉత్తర్వులు జారీ చేశారు. ఆదివారం పెన్ పహాడ్ పోలీస్ స్టేషన్లో తనిఖీలో భాగంగా సూర్యాపేట డిఎస్పి ప్రసన్న కుమార్ తెలిపిన వివరాల ప్రకారం బక్కయ్య గూడెంకు చెందిన సోదరులు శణం రామలింగయ్య, శణం వెంకటేశ్వర్లు కు పెన్ పహాడ్ మండల లింగాల శివారులోని వ్యవసాయ భూమి విషయంలో ఇరువురి మధ్య వివాదం నెలకొంది. గత నెల 3న శానం రామలింగయ్య కుమారుడు భరత్ కుమార్, వ్యవసాయ పనులు చేస్తుండగా శణం వెంకటేశ్వర్లు భార్య వీరభద్రమ్మ ఇద్దరు కుమారులు 12న బెటాలియన్ లోని హెడ్ కానిస్టేబుల్స్ లక్ష్మణరావు, నాగేంద్రబాబు సైకిల్ చైన్లతో వారిపై దాడికి పాల్పడ్డారు ఈ ఘటనలో రామలింగయ్య భరత్ కుమారులకు తీవ్రంగా గాయాలయ్యాయి. ఈ ఘటనపై బాధితులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. సంబంధిత నివేదిక ఆధారంగా ఇద్దరు హెడ్ కానిస్టేబుల్ కమాండెడ్ వీరయ్య సస్పెండ్ చేశారని తెలిపారు పత్రిక విలేకరుల సమావేశంలో సూర్యాపేట రూరల్ సిఐ రాజశేఖర్, పెన్ పహాడ్ ఎస్ ఐ కస్థల గోపికృష్ణ , పోలీసు వారి బృందం పాల్గొన్నారు.

## రామన్నపేట లో వాహనాల తనిఖీలు.

**మైనర్లకు వెహికల్స్ ఇస్తే కఠిన చర్యలు తప్పవు.**

**రామన్నపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్ వెంకటేశ్వర్లు.**



**రామన్నపేట ఆగస్టు 4 ప్రజాజ్యోతి.**

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట పోలీస్ స్టేషన్ వద్ద వాహనాల తనిఖీ నిర్వహించారు. రామన్నపేట సర్కిల్ వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో సిపి ఆదేశాల మేరకు వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నట్లు, రామన్నపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్ వెంకటేశ్వర్లు అన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు మైనర్లకు వేకిల్స్ ఇవ్వరాదని సూచించారు.
వాహనాల తనిఖీలలో భాగంగా నెంబర్ ప్లేట్లు లేని వాహనాలు, త్రిబుల్ రైడింగ్,అక్రమ రవాణా, ప్రభుత్వ నిషేధిత పదార్థాలు రవాణా,అనుమానిత వ్యక్తుల కట్టడి, నేరాల నియంత్రణే లక్ష్యాన్ని ఈ తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ నాగరాజు, ఎ, ఎస్ఐ సురేందర్రావు, సిబ్బంది నరేష్ లింగస్వామి, సైదులు, తదితరులు పాల్గొన్నారు.

## మదర్సా గొడదూకి పారిపోయిన ఇరువురు బాలురు

మిర్యాలగూడ రూరల్, ఆగస్టు 04,(ప్రజాజ్యోతి):
మిర్యాలగూడ వెంకటాద్రిపాలెం లోని మదీనా తుల్ ఉలుమ్ మదర్సా లో సోమవారం అర్ధరాత్రి ఇరువురు బాలురు గోడదూకి పారిపోయినట్లు మదర్సా సిబ్బంది యూసుఫ్ బాబా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్సై లక్ష్మయ్య తెలిపారు. ఆంధ్రప్రదేశ్లోని పల్నాడు జిల్లా దాచేపల్లి కి చెందిన షేక్ ఉస్మాన్ అఖిల్(15), షేక్ అయూబ్(11) బాలురు కొంతకాలంగా మదర్సాలో ఉంటూ ఖురాన్ చదువుకుంటున్నారని కాగా కాగా అర్ధరాత్రి గోడ దూకి పారిపోవటంతో ఆచూకీ కోసం తల్లిదండ్రులకు ఫోన్ చేసినప్పటికీ ఇంటికి రాలేదని తెలపడంతో పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఆచూకీ తెలిసినవారు రూరల్ పోలీసులకు సమాచారం తెలపాలని కోరారు.

# ఏరియా ఆసుపత్రిలో అద్భుత సౌకర్యాలు ఉండగా.... ప్రైవేట్ కి ఎందుకు దండగ...!

**త్వరలోనే 200 పడకల**

**నూతన భవనం**

**నూతన జనరేటర్, అదనపు సిబ్బంది, డయాలసిస్ మిషన్లు ఏర్పాటు**

**- ఎమ్మెల్యే బిఎల్ఆర్**






**మిర్యాలగూడ, ఆగస్టు 04,(ప్రజాజ్యోతి):**

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మెరుగైన వైద్య సేవలతో ఏరియా ఆసుపత్రి అందుబాటులో ఉందని, ప్రజలు వినియోగించుకోవాలని, ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్లి వేలాది రూపాయలు వెచ్చించాల్సిన అవసరం లేదన్నారు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్). సోమవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి ఏరియా ఆసుపత్రి తనిఖీ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో అరకొర వసతులతో ఉన్న ఏరియా ఆసుపత్రిని తమ ప్రభుత్వం వచ్చిన వెంటనే అదనపు సౌకర్యాలు ఏర్పాటు చేసిందన్నారు. డయాలసిస్ పేషెంట్ల కోసం అదనంగా మిషన్లు అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. గతంలో బిల్లులు రాక ఆగిపోయిన వంద పడకల ఆసుపత్రి అదనపు భవన నిర్మాణాన్ని తాము అధికారంలోకి వచ్చిన వెంటనే వేగవంతం చేశామని, దానిని 200 పడకల భవనంగా అదనపు సౌకర్యాలతో తీర్చిదిద్దుతున్నామన్నారు. పెరుగుతున్న వినియోగాన్ని దృష్టిలో ఉంచుకొని 16 కె.వి జననేటర్ సౌకర్యం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రోగుల సేవల కోసం అదనపు పారిశుద్ధ్య కార్మికులను నియామకం చేస్తున్నట్లు తెలిపారు. వీటితోపాటు అధునాతన మార్చరి, శవాలను భద్రపరిచే ఫ్రీజర్ రూములను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అత్యంత నైపుణ్యం కలిగిన డాక్టర్లు ఏరియా ఆసుపత్రిలో ఉన్నారని, ముఖ్యంగా ఆర్థోపెడిక్లో అత్యధిక సర్జరీలు చేసి రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఏరియా ఆసుపత్రి నిలిచిందని అన్నారు. నేను రాను బిడ్డో సర్కారు దవాఖానకు... అనే స్థితి నుండి సర్కారు దవాఖాన అద్భుతం అనే స్థాయికి సౌకర్యాలు మెరుగుపడ్డాయని నియోజకవర్గం ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆయన వెంట సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, డిసిహెచ్ఓ మాతృనాయక్, ఏరియా ఆసుపత్రి సూపరిం టెండెంట్ శ్రీనివాస్ సమరద్ తదితరులు ఉన్నారు.

## శుద్ధి చేసిన తాగునీటిని ప్రతి గడపకు అందించాలి

**మునుగోడు నియోజకవర్గానికి 70 ఎమ్ ఎల్ డి అవసరం**

**లింగోటం నుండి 70 ఎమ్ ఎల్ డి తీసుకునేలా ప్రణాళిక**

**ప్రజల ఆరోగ్యం పట్ల శ్రద్ధ పని, పట్ల నిబద్ధత ఉన్న అధికారులే ఇక్కడ ఉండండి, టైం పాస్ చేసే అధికారులు ఇక్కడ ఉండొద్దు**

**ఇకనుండి ప్రతినెల తాగునీటి సరఫరా పైన సమీక్ష నిర్వహిస్తా**

**మిషన్ భగీరథ అధికారుల సమీక్ష సమావేశం లో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి**

**చండూరు ఆగస్టు 4(ప్రజా జ్యోతి)**

మునుగోడు నియోజకవర్గానికి సరిపడా శుద్ధిచేసిన త్రాగునీరు అందించాలంటే నాంపల్లి మండలం లింగోటం నుండి 70 ఎం ఎల్ డి నీటిని తీసుకోవాలన్నారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి. ప్రస్తుతం లింగోటం వద్ద 70 ఎం ఎల్ డి నీరు లభిస్తున్నప్పటికీ దేవరకొండ నియోజకవర్గం కూడా ఇక్కడినుండే తాగునీటి సరఫరా అవుతుంది. దేవరకొండ నియోజకవర్గానికి ప్రత్యేకంగా 50 ఎం ఎల్ డి నీటిని అందించే విధంగా నీటి శుద్ధి ప్లాంట్లను నిర్మిస్తేనే ఇది సాధ్యమవుతుందన్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటీలో ప్రభుత్వ లెక్కల కంటే అత్యధికంగా జనాభా నివసిస్తున్నారని పెరిగిన జనాభాకు అనుగుణంగా ప్రస్తుతం మిషన్ భగీరథ నీరు సరిపోవడం లేదన్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ నారాయణపూర్ మండలాలకు ప్రతిరోజు సరిపడా శుద్ధి చేసిన తాగునీటి అందించాలంటే లింగోటం నుండి 70 ఎం ఎల్ డి నీటిని తీసుకోవాల్సి ఉంటుందన్నారు. లెక్కల ప్రకారం లింగోటం నుండి అందించడం తప్ప వేరే ప్రత్యామ్నాయం లేదని అన్నారు. గ్రామాలలో శుద్ధిచేసిన మిషన్ భగీరథ నీరు అందించాల్సిన బాధ్యత మిషన్ భగీరథ అధికారులపైనే ఉన్నది బోర్ నీరు, మిషన్ భగీరథ నీరు వేర్వేరు పైపులైన్ల ద్వారా అందించాలన్నారు. గ్రామాలలో నీటి సరఫరా ఎలా ఉంది, మిషన్ భగీరథ నీటికి ప్రత్యేకమైన వాటర్ ట్యాంకులు ఉన్నాయా లేవా, మిషన్ భగీరథ నీరు ప్రతి నివాసానికి పంపిణీ చేసే విధంగా ప్రపోజెన్సు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. నీరే మనిషికి జీవనాధారం అని శుద్ధి చేయని నీటిని తాగడం వల్ల ప్రజలు 90శాతం రోగాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి మనిషి తక్కువ తిని ఎక్కువ నీరు తాగితేనే ఆరోగ్యంగా ఉంటారని ఎక్కువ నీరు తాగాలంటే మిషన్ అధికారులు బాగా పనిచేయాలని చురకలు అంటించారు. ప్రజల ఆరోగ్యం పట్ల శ్రద్ధ పని పట్ల నిబద్ధత ఉన్న అధికారుల ఇక్కడ ఉండాలని టైంపాస్ చేసే అధికారులు ఇక్కడ ఉండొద్దని హెచ్చరించారు. ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన గురుదర బాధ్యతలు మిషన్ భగీరథ అధికారులు ఉన్నారన్న విషయాన్ని మర్చిపోవద్దన్నారు. మిషన్ భగీరథ నీటి సరఫరా పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని..మిషన్ భగీరథ నీటి సరఫరా పై ఇప్పటినుండి ప్రతి నెల సమీక్ష నిర్వహిస్తామని ఎమ్మెల్యే తెలిపారు ఈ సమీక్ష సమావేశంలో అన్ని మండలాల ముఖ్య నాయకులతో పాటు ఈ ఈ భువనగిరి కరుణాకరన్, ఈ ఈ లక్ష్మీనారాయణ,ఈ ఈ శాంతి కుమారి, డిఈ లు దీన్ దయాల్,సంపత్ లు, ఏఈలు పాల్గొన్నారు...





# తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేయస్కరం



ఆత్మకూర్ ఎం ఆగస్టు 04 (ప్రజా జ్యోతి):-

ఆత్మకుర్ మండల కేంద్రంలోని అంగనవాడి-4 లో తల్లిపాల వారోత్సవం కార్యక్రమంలో భాగంగా తల్లిపాలు బిడ్డలకు త్రాగించడంపై అంగన్వాడి టీచర్ ధనమ్మ మాట్లాడుతూ అమ్మ పాలు బిడ్డకు అమృతం లాంటివి అని బిడ్డను ప్రసవించిన తల్లి నుండి మొదటి గంటలో వచ్చే పాలు బిడ్డకు మొదటి టీకా తో సమానమని,బిడ్డ జన్మించిన మొదటి ఆరు నెలలు తల్లిపాలు ఇవ్వడం చాలా శ్రేయస్కరం అని ఆమె అన్నారు.తల్లిపాలను బిడ్డకు రెండు సంవత్సరాల పాటు కొనసాగించాలని డబ్బా పాలు వద్దు తల్లిపాలు ముద్దు అని గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు గర్భిణీ స్త్రీలు బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కల సాకారం చేస్తాం : నిడమనూరు మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం

నిడమనూరు, ఆగస్టు 04 (ప్రజాజ్యోతి):

పేదల సొంతింటి కల సాకారం చేస్తామని నిడమనూరు మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం అన్నారు. నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందురు జయవీర్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని సోమవారం నిడమనూరు మండలం ఎర్రబెల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల భూమి పూజ కార్యక్రమం నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం



చేతుల మీదుగా ప్రారంభించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ముంగి శివ మారయ్య ,కొండ శ్రీనివాస్ రెడ్డి ,నందికొండ మట్టరెడ్డి ,నర్సింగ్ విజయ్ కుమార్ , ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి ,గ్రామ శాఖ అధ్యక్షులు పగడాల మధు , మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాల్వాయి శేఖర్ రెడ్డి , సీనియర్ కాంగ్రెస్ నాయకులు పుట్ట మధుసూదన్ రెడ్డి ,యూత్ అధ్యక్షులు బొంగరల జానయ్య , పంచాయతీ కార్యదర్శి ,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ,యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రభుత్వం మెస్ చార్జీలను పెంచింది విద్యార్థుల విషయంలో నిర్లక్ష్యం చేయొద్దు

## శారీరక మానసిక ఎదుగుదలతో భవిష్యత్తు తరాలను తీర్చిదిద్దే గురుతర బాధ్యత హాస్టల్ వార్డెన్స్ పై ఉంది

## ఆహారం నాణ్యత విషయంలో జాగ్రత్తగా ఉండాలి

## విద్యార్థుల ఆరోగ్యం విషయంలో అప్రమత్తంగా ఉండండి

## హాస్టల్ వార్డెన్ ల సమీక్షలో ఎమ్మెల్యే

చండూరు ఆగస్టు 4(ప్రజా జ్యోతి)

ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటూ వసతి గృహాలలో ఉండే విద్యార్థిని, విద్యార్థుల మానసిక శారీరక ఎదుగుదలకు ప్రతి ఒక్క హాస్టల్ వార్డెన్ కంకన బద్ధులై పని చేయాలన్నారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి. మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ఎస్సీ ,బీసీ, ఎస్టీ వసతి గృహాల వార్డెన్ లతో మునుగోడు లోని క్యాంపు కార్యాలయంలో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. వసతి గృహాల భవనాల పరిస్థితి,మౌలిక



సదుపాయాల స్థితి, విద్యార్థిని విద్యార్థుల సంఖ్య, విద్యార్థుల ఆహారం, ఆరోగ్యం, విద్యార్థుల మానసిక శారీరక ఎదుగుదలకు సంబంధించిన అంశాలపై చర్చించారు. విద్యార్థుల శారీరక మానసిక ఎదుగుదలకు నాణ్యమైన ఆహారం కీలక పాత్ర పోషిస్తుందని ప్రభుత్వం మెస్ చార్జీలు పెంచిన తర్వాత ఆహారం నాణ్యత విషయంలో రాజీ పడొద్దన్నారు. భవిష్యత్ తరాలను తయారు చేసే గురుతర బాధ్యత వసతిగృహాల వార్డులపై ఉందని ప్రతి అధికారి గుండె మీద చేయి వేసుకుని ఆత్మ విమర్శ చేసుకొని కమిట్మెంట్తో పని చేయాలని సూచించారు.

ప్రతి హాస్టల్లో ఎదుర్కొంటున్న సమస్యలను వార్డెన్ ల ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే ప్రాధాన్యత పనుల వారీగా మౌలిక సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం తరఫున మంజూరు చేయించి చేసే పనులతో పాటు,సత్వరం ఉపయోగంలోకి వచ్చే పనులను చేయిస్తానన్నారు. మొదటి ప్రాధాన్యత పనుల్లో త్రాగునీరు టాయిలెట్స్, డ్రైనేజీ సిస్టం, దోమలు రాకుండా మెష్ లు సరిగ్గా లేనిచోట వెంటనే కల్పిస్తామన్నారు.హాస్టల్ విద్యార్థులకు ఎటువంటి సమస్య ఉన్న డైరెక్ట్ గా నాకు గాని నా సిబ్బందికి గాని ఫోన్ చేసి సహాయం తీసుకోమని సూచన చేశారు.విద్యార్థుల ఆరోగ్య విషయంలో అప్రమత్తంగా ఉండాలని తరచుగా విద్యార్థులకు హెల్త్ చెకప్ లు చేయించాలని సూచించారు.. ప్రతి విద్యార్థికి సి బి పి



పరీక్షలు నిర్వహించి ఎప్పటికప్పుడు విద్యార్థుల ఆరోగ్యాన్ని పరిశీలించాలన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి విద్యార్థిని,విద్యార్థుల బరువును చూడాలని ఎదిగే వయసు కావడం వల్ల సరిపడా నాణ్యమైన ఆహారాన్ని అందించాలన్నారు.

ఈ సమీక్ష సమావేశంలో మునుగోడు మండలంలోని ఎస్సీ, బీసీ బాయ్స్ హాస్టల్స్, బీసీ గర్ల్స్ హాస్టల్, చండూరు మండలంలోని ఎస్సీ బీసీ బాయ్స్ హాస్టల్స్, ఎస్సీ గర్ల్స్ హాస్టల్, నాంపల్లి మండలంలోని ఎస్సీ బాయ్స్ ఎస్ సి గర్ల్స్ హాస్టల్స్, గట్టుప్పల్ మండలంలోని ఎస్టీ బాయ్స్ హాస్టల్, మర్రిగూడ మండలంలోని ఎస్టీ ఎస్సీ బీసీ బాయ్స్ హాస్టల్ల వార్డెన్లు పాల్గొన్నారు..

# కార్యకర్త కుటుంబాన్ని ఆదుకున్న మంత్రి ఉత్తమ్

గరిడేపల్లి,ఆగస్ట్ 04,(ప్రజాజ్యోతి):

అనారోగ్యంతో బాధపడుతున్న కాంగ్రెస్ కార్యకర్త కుటుంబాన్ని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదుకున్నారని మాజీ ఎంపీపీ పయిడిమర్రి రంగనాథ్ , గరిడేపల్లి మండల పార్టీ అధ్యక్షుడు త్రిపురం అంజన్ రెడ్డి లు తెలిపారు. సోమవారం వారు విలేకరులతో మాట్లాడుతూ గరిడేపల్లి మండలం గానుగుబండ గ్రామపంచాయతీ పరిధిలో గల సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఈద నాగేశ్వరరావు ఇటీవల అనారోగ్య కారణాలతో హాస్పటల్లో చేరినట్లు తెలిపారు. కార్యకర్త నాగేశ్వరరావు పేద కుటుంబానికి చెందినవాడు కావడంతో ఖర్చుతో కూడిన చికిత్సను చేయించుకోలేని పరిస్థితిలో ఉన్నారని తెలిపారు. నాగేశ్వరరావు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయాన్ని, ఆయన పరిస్థితిని పౌరసరఫరాల ,భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తీసుకెళ్లడంతో ఆయన వెంటనే స్పందించి 8 లక్షల రూపాయలను ఎల్ఓసిగా ఇచ్చి ఆ కుటుంబానికి అండగా నిలిచారని తెలిపారు. కాంగ్రెస్ సీనియర్ కార్యకర్త పరిస్థితిని మంత్రి దృష్టి తీసుకెళ్లి బాధిత కుటుంబానికి మంత్రి సహాయం అందించేందుకు కృషిచేసిన మాజీ ఎం పి పి రంగనాథ్, మండల పార్టీ అధ్యక్షుడు అంజన్ రెడ్డి కి మాజీ ఎంపీటీసీ పాకాల పరమేష్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు అంజిరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు నాగేంద్రబాబు, బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతకాయల శ్రీను ,గోపయ్య ,దస్తగిరి ,సాయి నవీను, వెంకటరెడ్డి, సాయికిరణ్, భరత్ తదితరులు పాల్గొన్నారు.